ప్రజాశక్తి

గురువారం 14 ఆగస్టు 2025

8 పేజీలు





విశాఖపట్నం అనకాపల్లి



అల్పపీడనంతో అలర్ట్

- మత్స్యకారుల చేపల వేటపై నిషేధాజ్ఞలు
- విశాఖపట్నానికి ఆరెంజ్ హెచ్చరిక
- బంగాళాఖాతం వెంబడి గాలులకు అవకాశం

ప్రజాశక్తి - గ్రేటర్ విశాఖ బ్యూరో

గడిచిన కొద్ది వారాలుగా మండుటెండలతో సతమతమవుతోన్న విశాఖ నగర వాసులకు వాతావరణ శాఖ చల్లని కబురు మోసుకొచ్చింది. ఈ నెల 15వ తేదీ నుంచి మూడు రోజులూ విశాఖ సహా ఉమ్మడి ఉత్తరాంధ్ర జిల్లాల్లో వర్షాలకు అవకాశం ఉంటుందని వాతావరణ శాఖ అప్రమత్తం చేస్తోంది. ఈ మేరకు బుధవారం తెల్లవారుజామున 5.30 గంటలకు బంగాళాఖాతంలో అల్పపీడనం ఏర్పడం, అదే ప్రాంతంలో ఒక ఉపరితల ఆవర్తనం కూడా ఉండడంతో రాగల 48 గంటల్లో విశాఖ సహా ఉత్తరాంధ్ర, దక్షిణ ఒడిశా ప్రాంతంలోని పలు చోట్ల వర్షాలకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. దీంతో విశాఖ జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ జిల్లా అధికార యంత్రాంగానికి ఆదేశాలు జారీచేస్తూ వర్ష బీభత్సం లాంటి వాతావరణం నెలకొంటే తక్షణ చర్యలకు సిద్ధం కావాలని, మత్స్యకారులెవ్వరూ చేపల వేటకు రెండు రోజుల పాటు వెళ్లొద్దంటూ ఆదేశాలు జారీచేశారు. పలు చోట్ల 50 నుంచి 60 కిలోమీటర్ల వేగంతో గాలులకు అవకాశం ఉంటుందని తెలుస్తోంది. భారీ నుంచి అతి భారీ వర్షాలు ఉత్తరాంధ్ర సహా యానాం వరకూ విస్తరించనున్నాయని వాతావరణ శాఖ వెల్లడించింది. విశాఖపట్నం, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి, కాకినాడ, డాక్టర్ అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, యానాంలో రాగల 6 గంటలు అంటే బుధవారం రాత్రి నుంచి అడపా దడపా వర్షాలకు అవకాశం ఉందన్నది తెలుస్తోంది.



విశాఖలో బుధవారం రాత్రి కురుస్తున్న వర్షం

తారెత్తిస్తున్న ఎండలు...

విశాఖ నగరంలో గడిచిన కొద్ది రోజులుగా ఎండలు తారెత్తిస్తున్నాయి. గ్రామీణ ప్రాంతాల్లో అక్కడక్కడా, ఉత్తరాంధ్రలో కొన్ని చోట్ల కొంతమేర వర్షాలు పడుతున్నా విశాఖలో పెద్దగా వర్షాలు కురిసింది లేదనే చెప్పాలి. మధ్యాహ్నం వరకూ ఎండకాసినా మధ్యాహ్నం 3గంటల తర్వాత పక్కనే ఉన్న విజయనగరం, అనకాపల్లిలో వర్షాలు కురిసే పరిస్థితి లేకపోలేదు. కానీ విశాఖ నగరంలో అలా కురిసిన దాఖలా లేదు. దీంతో ఎండాకాలాన్ని తలపించేలాగ ఎండలు మండిపోవడంతో గడిచిన 15 రోజుల్లో రెండు మూడు పర్యాయాలు 38 డిగ్రీల వరకూ ఉష్ణోగ్రతలు వెళ్లిన సందర్భాలు ఉన్నాయి. క్యుములోనింబస్ మేఘాల కారణంగా ఒకటి లేదా రెండు చోట్ల నగరంలో జల్లులు కురిసినా అవి పెద్దగా జనానికి మిగతా 2లో..

పుస్తకాల నిషేధంతో..

భావ ప్రకటనా స్వేచ్ఛ అణచివేత

రౌండ్ టేబుల్ సమావేశంలో వక్తలు

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : జమ్మూ కశ్మీర్ గవర్నర్ 25 పుస్తకాలను నిషేధించడం భావ ప్రకటనా స్వేచ్ఛను అణచివేయడమేనని మేధావులు పేర్కొన్నారు. డాబాగార్డెన్స్‌లోని అల్లూరి విజ్ఞాన కేంద్రంలో అరసం ప్రధాన కార్యదర్శి ఉప్పల అప్పలరాజు అధ్యక్షతన 'భావ ప్రకటన స్వేచ్ఛను కాపాడుకుందాం- పుస్తకాలు నోరు తెరవని మహా వక్తలు' పేరుతో బుధవారం రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ ఎమ్మెల్సీ ఎంవిఎస్.శర్మ మాట్లాడుతూ, కేంద్ర ప్రభుత్వం యొక్క నిరంకుశత్వ పాలనను ప్రజాస్వామ్య శక్తులు ప్రతిఘటిస్తున్నాయని పుస్తకాల నిషేధం ద్వారా అర్థమవుతుందన్నారు. బ్రిటిష్ హయాంలో అప్పటి పాలకులు మహాత్మా గాంధీ రాసిన పుస్తకాన్ని నిషేధించారని, కానీ ఇటువంటి నిషేధాలతో జాతీయోద్యమాన్ని ఆపలేకపోయిన విషయాన్ని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా నిరంకుశత్వ పరిపాలన సాగించే ప్రభుత్వాలు మట్టిలో కలిసిపోతాయన్నారు. ఈ నిషేధాన్ని వెంటనే రద్దు చేయాలని ప్రపంచవ్యాప్తంగా నిరసనలు జరుగుతున్నాయని తెలిపారు. ఈ నిషేధించబడిన పుస్తకాలు అంతర్జాతీయ స్థాయిలో ప్రఖ్యాతి పొందిన పబ్లికేషన్స్ ప్రచురించాయని పేర్కొన్నారు. ఈ నిషేధంపై ప్రజల్లో చైతన్యం కల్పించేందుకు ఉద్యమాలు చేపడతామని చెప్పారు.

యుపిఎస్‌సి మాజీ సభ్యులు ఆచార్య కెఎస్.చలం మాట్లాడుతూ 25 పుస్తకాలపై అభ్యంతరాలుంటే దానికి మిగతా 2లో..



రౌండ్‌టేబుల్ సమావేశంలో మాట్లాడుతున్న యుపిఎస్‌సి మాజీ సభ్యులు ఆచార్య కెఎస్.చలం

వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను అనుమతించొద్దు

▶ వార్త 8లో..

ఎల్‌జి పాలిమర్స్ నిరసనకారులపై కేసులు ఎత్తివేత

▶ వార్త 4లో..

రాయల్స్ ఆఫ్ రాయలసీమ విజయం

▶ వార్త మెయిన్‌లో..

నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను అందజేయాలి

సమీక్షా సమావేశంలో జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్



ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ప్రధానమంత్రి ఆవాస్ యోజన - ఎన్‌టిఆర్ పేదలందరికీ ఇళ్లు పథకంలో భాగంగా నిర్మాణాలు పూర్తయిన ఇళ్లను లబ్ధిదారులకు ప్రాథమికంగా అందజేయాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిరప్రసాద్ ఆదేశించారు. వినియోగం, నిర్వహణ ప్రభుత్వ మార్గదర్శకాలకు అనుగుణంగా చేపట్టాల్సి ఉంటుందని స్పష్టంచేశారు. నిర్మాణాలు పూర్తయిన ఇళ్లలో సామగ్రి, ఇతర పరికరాల భద్రత దృష్ట్యా ఈ చర్యలు తీసుకోవాలని చెప్పారు. ఈ ప్రక్రియపై స్థానిక ఎమ్మెల్యేకు ముందస్తు సమాచారం అందించి పనులు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇల్లు స్వాధీనపరిచిన సమయంలో లబ్ధిదారుల నుంచి సంబంధిత ధ్రువీకరణ పత్రాన్ని తీసుకోవాలని చెప్పారు. జిల్లాలో చేపట్టిన ఇళ్ల నిర్మాణాల పురోగతిపై కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం జరిగిన సమావేశంలో జిల్లా కలెక్టర్ సమీక్షించారు. నిర్దేశిత లక్ష్యాల మేరకు రోజువారీ స్టేజ్ అప్డేషన్ జరగాలని, నిర్మాణాల్లో మరింత పురోగతి సాధించాలని నిర్దేశించారు. స్టేజ్ అప్డేషన్‌లో భాగంగా ప్రత్యేక వాహనాల ద్వారా లబ్ధిదారులను లే-అవుట్ వద్దకు తీసుకెళ్లి జియో ట్యాగింగ్ చేయించాలని ఆదేశించారు. ఇప్పటికీ నిర్మాణాలు చేపట్టేందుకు ముందుకు రాని, ఆసక్తి చూపని లబ్ధిదారుల విషయంలో గ్రామసభ పెట్టి తీర్మానాలు చేయాలని, వారి నుంచి సమ్మతి తీసుకొని అధికారిక చర్యలు చేపట్టాలని సూచించారు. నిబంధనల ప్రకారం పట్టాలను రద్దు చేసి, అర్హులైన ఇతర లబ్ధిదారులకు అందజేయాలని చెప్పారు. సమావేశంలో భీమిలి, విశాఖపట్టణం ఆర్‌డిఒలు సంగీత్ మాధుర్, పి.శ్రీలేఖ, గృహనిర్మాణ శాఖ పీడీ సత్తిబాబు, లే-అవుట్ ఇన్‌ఛార్జి అధికారులు, గృహ నిర్మాణ శాఖ ఈఈ, డిఈలు,ఎఈలు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలపై ప్రజాగ్రహం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : అమెరికాలో భారత్ దిగుమతులపై డొనాల్డ్ ట్రంప్ 50 శాతం సుంకాలను విధించడాన్ని తక్షణమే ఎత్తివేయాలని, దేశ ప్రధాని మౌనం వీడాలని విశాఖ కార్మిక, ప్రజాసంఘాలు నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు బుధవారం జగదాంబ సెంటర్‌లో కార్మిక, ప్రజాసంఘాల ఆధ్వర్యాన నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్‌కెఎస్‌వి.కుమార్, ఎఐటియుసి జిల్లా అధ్యక్షులు ఎం.మన్మధరావు మాట్లాడుతూ అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ప్రపంచంలో అన్ని దేశాల కంటే అధికంగా భారత్‌పై సుంకాలు వేస్తున్నా కేంద్రంలో మోడీ ప్రభుత్వం వ్యతిరేకించకపోవడాన్ని ఖండించారు. ట్రంప్ స్నేహితుడు అని గొప్పలు చెప్పుకుంటున్న మోడీ నేడు భారత్‌ను అమెరికాకు తాకట్టు పెడుతున్నారని దుయ్యపట్టారు. ప్రక్కనే ఉన్న చైనా, పాకిస్తాన్ కంటే మనపై అధికంగా సుంకాలు విధించడం దుర్మార్గమన్నారు. భారీ టారిఫ్ వల్ల దేశ ఎగుమతులు తగ్గి దేశ ఆర్థికవ్యవస్థపై తీవ్ర ప్రభావం పడుతుందన్నారు. రష్యా నుంచి చమురు కొనుగోళ్లను కొనసాగిస్తున్నందుకు ఈ చర్య తీసుకున్నట్లు ట్రంప్ ప్రకటించినా, మోడీ ప్రభుత్వంలో చలనం లేదని విమర్శించారు. ట్రంప్ తీసుకున్న నిర్ణయం వల్ల 2025-26లో అమెరికాకు భారతీయ వస్తువుల ఎగుమతులు 30 శాతం పతనం అవుతాయన్నారు. ప్రధానంగా వస్త్రాలు, రత్నాలు, ఆభరణాలు, సముద్ర ఉత్పత్తులు, ఆక్వా, తోలు, పాదరక్షలు, రసాయనాలు, ఎలక్ట్రికల్, మెకానికల్ మెషినరీ తదితర రంగాలపై దీని ప్రభావం పడుతుందన్నారు. మరోవైపు అమెరికాలో ఉన్న భారతీయ మిగతా 2లో..



నిరసన తెలుపుతున్న విశాఖ కార్మిక, ప్రజా సంఘాల నాయకులు

బకాయి జీతాలు చెల్లించాలని వినతి



సిఎంహెచ్ఒకు వినతిపత్రం అందిస్తున్న జివిఎంసి కాంట్రాక్టు వర్కర్స్ యూనియన్ నాయకులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : గాజువాక జోన్-6లో జివిఎంసి క్లీన్ ఎన్విరాన్మెంట్ శానిటరీ వర్కర్స్‌కు 2021 జనవరి నుండి 2025 జులై వరకు తప్పిపోయిన (మిస్సింగ్) బకాయి జీతాలు చెల్లించాలని జివిఎంసి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) అధ్యక్షులు టి.నూకరాజు కోరారు. ఈ మేరకు సిఎంహెచ్ఒ నరేష్ కుమార్‌కు బుధవారం వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా నూకరాజు మాట్లాడుతూ, ఒక్కసారి జీతం మిస్సింగ్ అయితే మరల రావడం చాలా కష్టంగా ఉందన్నారు. హెల్త్ అలవెన్స్ 4 నెలల బకాయి నేటికీ రాలేదన్నారు. గతంలో ఆప్కాస్‌లో చేరక సంవత్సరంపైన చాలా మంది కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు హెల్త్ అలవెన్స్ కోల్పోయారని తెలిపారు. కూటమి ప్రభుత్వం వచ్చాక సంక్షేమ పథకాలు అమలు కావటం లేదన్నారు. ఈ కార్యక్రమంలో యూనియన్ నాయకులు గొలగాని అప్పారావు, నక్క నాగరాజు, జె.ఆర్. నాయుడు, మీనాక్షి, కుమారి, చిన్నమ్మలు వెంకటరావు, ఆనంద్ తదితరులు పాల్గొన్నారు.

మొదటి పేజీ తరువాయి..

అల్పపీడనంతో అలర్ట్...

ఊరట నివ్వలేదు. తాజాగా వాతావరణ శాఖ బుధవారం రాత్రి వెల్లడించిన బులెటిన్ ప్రకారం ఒక్కసారిగా నగరం కూల్ అయ్యే పరిస్థితి ఉందన్నది తెలుస్తోంది. వాతావరణ శాఖ చెప్పిన విధంగానే బుధవారం రాత్రి వర్షం కురవడంతో ప్రజలు సేద తీరారు.

పుస్తకాల నిషేధంతో భావ ప్రకటనా స్వేచ్ఛ అణచివేత

వ్యతిరేకంగా కౌంటర్ పుస్తకం రాయాలి తప్ప ఇలా నిషేధించడం సరికాదన్నారు. ఇటువంటి నిషేధాలు రానున్న రోజుల్లో కవులు, రచయితలకు తీవ్ర ప్రమాదంగా మారతాయని, దీనిని ప్రతి ఒక్కరూ ఖండించాల్సిన అవసరం ఉందన్నారు. నాగార్జున విశ్వవిద్యాలయం మాజీ వైస్ ఛాన్సలర్ ఆచార్య వి.బాలమోహన్‌దాస్ మాట్లాడుతూ, రచయితలను అణిచివేయడం ద్వారా ప్రభుత్వాలు ఏమీ సాధించలేవన్నారు. కార్యక్రమంలో భాగంగా రానున్న రోజుల్లో నగరంలో పుస్తకాల నిషేధంపై ప్రజల్లో చైతన్యం తెచ్చేందుకు ఒక ప్రదర్శన నిర్వహించాలని, రాష్ట్రంలో ఉన్న కవులు, రచయితలు, అభ్యుదయవాదులతో ఒక తీర్మానం చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో విశాఖ రచయితల సంఘం అధ్యక్షుడు అడపా రామకృష్ణ, సాహితీ స్రవంతి అధ్యక్షుడు ఫ్రాన్సిస్, వర్మ మిత్ర సాహితీ, ప్రముఖ రచయిత మేడ మస్తాన్‌రెడ్డి, సమతా సాహితి సభ్యులు మాటూరి శ్రీనివాస్, అమరావతి విశ్వసాహితీ ప్రధాన కార్యదర్శి సిహెచ్.చిన సూర్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

ట్రంప్ సుంకాలపై ప్రజాగ్రహం

విద్యార్థులను, ఉద్యోగులను అక్కడ నుండి పంపించే విధంగా ట్రంప్ విధానాలుంటున్నాయని తెలిపారు. ఈ సుంకాలను ట్రంప్ వెనక్కు తీసుకునే విధంగా భారత ప్రభుత్వం ఒత్తిడి తెచ్చేలా కార్మిక, ప్రజాసంఘాలు క్యాంపెయిన్ చేపడతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు విశాఖ జిల్లా అధ్యక్షులు కెఎం.శ్రీనివాస్, ఎఐటియుసి జిల్లా సహాయకార్యదర్శి ఎస్‌కె.రెహ్మాన్, సిఎఫ్‌టియుఐ అఖిల భారత అధ్యక్షులు ఎన్.కనకరావు, ఎఐఎఫ్‌టియు నాయకులు వై.కొండయ్య, ఎపిఎఫ్‌టియు జిల్లా కార్యదర్శి దేవా, ఐద్వా జిల్లా కమిటీ సభ్యులు కె.కుమారి, డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు యుఎస్ఎన్.రాజు, సిఐటియు నాయకులు బి.జగన్, పి.మణి, వై.రాజు, ఎం.సుబ్బారావు, పి.వెంకటరావు తదితరులు పాల్గొన్నారు.

'ధర్మస్థల' దోషులను శిక్షించాలి

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : కర్ణాటకలోని ధర్మస్థల వ్యవహారంపై సిట్ సమగ్ర విచారణ చేపట్టి, దోషులను కఠినంగా శిక్షించాలని భారత నాస్తిక సమాజం మహిళా ప్రతినిధి జె.శ్యామల విజ్ఞప్తి చేశారు. కర్నాటకలోని ధర్మస్థల ట్రస్ట్ ఒకే కుటుంబం చేతిలో ఉందని, ఆ ట్రస్ట్ చైర్మన్‌ను బిజెపి ఎంపీగా నామినేట్ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. దాదాపు 500 మంది యువతులను, చిన్నారులను రేప్ చేసి చంపేసి అక్కడే పూడ్చిపెట్టారనే ఆరోపణలు ఉన్నాయని తెలిపారు. పారిశుధ్య కార్మికుని ఫిర్యాదు మేరకు ధర్మస్థలం పక్కన తవ్విన కొలది పుర్రెలు, ఎముకలు బయట పడుతున్నాయని వెల్లడించారు. తక్షణమే ధర్మస్థల ట్రస్ట్ ను ప్రభుత్వం స్వాధీనం చేసుకొని బాధ్యులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

40 సెమీ ఫైనలిస్ట్ జట్లు ప్రకటన

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సామ్‌సంగ్ సాల్వ్ ఫర్ టుమారో కోసం 40 సెమీ ఫైనలిస్ట్ జట్ల జాతీయ షార్ట్‌లిస్ట్‌ను ప్రకటించినట్లు సామ్‌సంగ్ ప్రతినిధి ఎస్‌పి.చున్ తెలిపారు. డాబాగార్డెన్స్‌లోని సంస్థ కార్యాలయంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ, ఈ జట్లు ఇప్పుడు పోటీ తదుపరి దశకు చేరుకుంటాయని, మెంటర్‌షిప్, ప్రోటోటైపింగ్ మద్దతు పొందుతాయని తెలిపారు. ఈ సంవత్సరం సెమీ ఫైనలిస్టు జట్లు అద్భుతమైన భౌగోళిక వైవిధ్యాన్ని సూచిస్తున్నాయని తెలిపారు. మారుమూల ప్రాంతాలతో సహా 15 రాష్ట్రాల నుండి ఈ కార్యక్రమంలో పాల్గొంటున్నారన్నారు.

21న బహిరంగ వేలం

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : జివిఎంసి 3వ జోన్ (ఆశీలుమెట్ట) పరిధిలోని పలు దుకాణాలకు ఈ నెల 21వ తేదీ ఉదయం 11 గంటలకు బహిరంగ వేలం నిర్వహించనున్నట్లు జోనల్ కమిషనర్ కె.శివప్రసాద్ బుధవారం ప్రకటన ద్వారా తెలియజేశారు. ఈ బహిరంగ వేలం జోన్-3 ఆశీలుమెట్ట కార్యాలయంలో ఉదయం 11 గంటలకు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల పాటదారులు పూర్తి వివరాలకు జోనల్ కమిషనర్ కార్యాలయంలోని పని వేళలో పర్యవేక్షకులను సంప్రదించాలని సూచించారు.

చంద్రబాబు పాలనపై మాట్లాడే హక్కు జగన్‌కు లేదు

విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : సిఎం చంద్రబాబు వయస్సు, పరిపాలన కోసం మాట్లాడే హక్కు జగన్మోహన్‌రెడ్డికి లేదని విజయనగరం ఎంపీ కలిశెట్టి అప్పలనాయుడు అన్నారు. విశాఖపట్నంలోని టిడిపి కార్యాలయంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ, దేశంలో ఆదర్శవంతమైన పాలనను చంద్రబాబు అందిస్తున్నారన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో కుప్పంలో ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసి గెలిచారని ఆరోపించారు. కనీసం నామినేషన్లు కూడా వేయకుండా చేసిన ఘనత వైసిపిదని విమర్శించారు. 30 సంవత్సరాలు తరువాత పులివెందులలో ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికలు జరిగాయన్నారు. వైసిపి నాయకులు పోలీస్ యంత్రాంగంపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. ఎన్నికల సంఘం నిష్పక్షపాతంగా ఎన్నికలు జరిపిందన్నారు. పులివెందుల, ఒంటిమెట్ట, స్థానాలను టిడిపి కైవసం చేసుకుంటుందన్నారు.

కుటుంబీకులకు రిటైర్డ్ కానిస్టేబుల్ అప్పగింత

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : గుంటూరుకు చెందిన పేరు పాటిబండ్ల నరసింహారావు (72) రిటైర్డ్ కానిస్టేబుల్, మద్యానికి బానిసై గత నెల 24న విశాఖపట్నం వచ్చి రోడ్లపై తిరుగుతుండగా ఎయుటిడి సిబ్బంది పట్టుకొని జివిఎంసి టిఎస్ఆర్ కాంప్లెక్స్ షెల్టర్ హోమ్‌కు తరలించారు. కుటుంబ సభ్యుల వివరాలు తెలుసుకొని కుమారుడ్ని షెల్టర్‌కు రప్పించారు. కుమారుడు మణికంఠ ఈశ్వరరావు చెప్పిన వివరాలు ప్రకారం నరసింహారావు పోలీస్ కానిస్టేబుల్‌గా పనిచేసి విరమణ పొందారని తెలిపారు. ఇంట్లో నుంచి డబ్బులు తీసుకొని వచ్చి మద్యం తాగి విశాఖపట్నం వచ్చేశాడని చెప్పారు. ఎయుటిడి సంస్థ కార్యదర్శి ప్రగడ వాసు వృద్ధునికి కౌన్సెలింగ్ ఇచ్చి కుమారునికి బుధవారం అప్పగించారు.

అంగన్‌వాడీ కేంద్రంలో ముక్త భారత్

ప్రజాశక్తి- ఎంవిపి.కాలనీ : విశాఖపట్నం ఐసిడిఎస్ అర్బన్ ప్రాజెక్ట్ పరిధి ఎంవిపి సెక్టార్‌లోని 28 అంగన్‌వాడీ కేంద్రాలలో నాసా ముక్తభారత్ కార్యక్రమంలో భాగంగా మత్తు పదార్థాల వినియోగానికి వ్యతిరేకంగా స్కూల్ పిల్లలకు, యువత, పెద్దలకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మత్తు పదార్థాలను తీసుకోవడం ద్వారా వచ్చే ఆరోగ్య, కుటుంబ, సమాజ సమస్యలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ నీలిమ, ఎసిడిపిఒ శ్రీలత, సూపర్‌వైజర్ వినీత సుందరి పాల్గొన్నారు

శాంసంగ్ ఫ్లిప్ ఫోన్లపై ప్రత్యేక ఆఫర్లు

ప్రజాశక్తి - ఎంవిపి.కాలనీ : శాంసంగ్, ఇటీవల ప్రారంభించిన గెలాక్సీ జెడ్ ఫ్లిప్7, జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈలపై పరిమిత కాల ఆఫర్లను బుధవారం ప్రకటించింది. ఈ సందర్భంగా మద్దిలపాలంలోని సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో సంస్థ ప్రతినిధి జునోవా మాట్లాడుతూ కొత్త ఆఫర్లతో, రూ.12 వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్, అప్‌గ్రేడ్ బోనస్‌తో, గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 కేవలం రూ.97,999కే లభిస్తుందని తెలిపారు. రూ.10 వేల వరకు బ్యాంక్ క్యాష్‌బ్యాక్ లేదా అప్‌గ్రేడ్ బోనస్‌తో గెలాక్సీ జెడ్ ఫ్లిప్7 ఎఫ్ఈ కేవలం రూ.85,999కే లభిస్తుందని వివరించారు. 24 నెలల నో-కాస్ట్ ఇఎంఐ ఆప్షన్‌తో కలిపి పొందవచ్చని తెలిపారు.

స్కోడా ఆటో వార్షికోత్సవ ఎడిషన్లు విడుదల

ప్రజాశక్తి -ఎంవిపి.కాలనీ : స్కోడా ఆటో 25వ వార్షికోత్సవం సందర్భంగా మోడళ్లు కైలాక్, కుషక్, స్లావియా పరిమిత ఎడిషన్లను మార్కెట్లో విడుదల చేశారు. విశాఖపట్నంలోని స్కోడా ఆటో కార్యాలయంలో ఏర్పాటుచేసిన మీడియా సమావేశంలో సంస్థ బ్రాండ్ డైరెక్టర్ ఆశిష్ గుప్త మాట్లాడుతూ, ఈ ఎక్స్‌క్లూజివ్, పరిమిత స్థాయి ఎడిషన్‌లలో ప్రీమియం ఫీచర్లు ఉన్నాయని తెలిపారు. కుషక్, స్లావియాల కోసం మాంటే కార్లో, కైలాక్ కోసం ప్రెస్టేజ్ సిగ్నేచర్ ప్లస్ ట్రిమ్స్ వంటి సౌకర్యాలు ఉన్నాయని వివరించారు.

నైపుణ్యాభివృద్ధి శిక్షణకు దరఖాస్తులు

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎస్‌సి కార్పొరేషన్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ, నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ ద్వారా మహారాణిపేటలోని నాక్ శిక్షణా కేంద్రంలో డిజిటల్ మార్కెటింగ్ అసిస్టెంట్ కోర్సులో ఎస్‌సి యువతకు స్వల్పకాలిక నైపుణ్యాభివృద్ధి ఉచిత శిక్షణకు దరఖాస్తులు ఆహ్వానించారు. 10వ తరగతి చదివి, 18 నుండి 45 సంవత్సరాల మధ్య గల ఎస్‌సి అభ్యర్థులు అర్హులని నిర్వాహకులు పేర్కొన్నారు. శిక్షణా కాలంలో ఉచిత మధ్యాహ్న భోజనం, స్టేషనరీ అందజేస్తారని, ప్రభుత్వ సర్టిఫికెట్ జారీ చేసి, సంబంధిత రంగంలో ఉపాధి కల్పించనున్నట్లు పేర్కొన్నారు.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.321/2024

Between:
State Bank of India, SMECC Branch, Maharanipeta, Visakhapatnam, Rep. by its Manager . . . Plaintiff
And:
Sai Balaji Medical And General & another ...Defendants

SUMMONS

To,
D-1: Sai Balaji Medical And General, Rep. by its Proprietrix T. Srivalli, D.No.12-1/1, Main Road, Kommadi Junction, Madhrawada, Visakhapatnam.
D-2: T. Srivalli, C/o.Tanakala Muralidhar Gupta, Hindu, aged 34 years, Proprietrix of Sai Balaji Medical & General, R/at Flat No.303, Sritha Mandhara Nilayam, Madhurawada, Visakhapatnam-41.

Please take notice that the above named plaintiff has instituted the above suit against you for recovery of suit amount and with subsequent interest and costs, other reliefs and the suit stands posted to **29-08-2025** for your appearance on that day **10:30 A.M**. you should appear before the aforesaid Hon'ble Court either in person or through an Advocate without fail, else the matter will be heard and determined in your absence, ex-parte as per law.

(By Order of the Hon'ble Court)
K.S. SHANKAR,
Advocate
Ram Nagar, Visakhapatnam.

IN THE HON'BLE COURT OF THE V ADDL. CIVIL JUDGE (JUNIOR DIVISION) AT: VISAKHAPATNAM
O.S.1483/2024

Between:
Smt. Sirala Jayamani ...Plaintiff
And:
Sri Samalapuram Diva Kumar & another ...Defendants

SUMMONS

To,
D-1: Sri Samalapuram Diva Kumar, R/at D.No.61-5-40/A, Venkanna Palem, Malkapuram, Visakhapatnam-530011.
D-2: Smt. Samalapuram Sandhya, W/o. S. Diva Kumar, R/at D.No.61-5-40/A, Venkanna Palem, Malkapuram, Visakhapatnam-530011.

Please take notice that the above named plaintiff has instituted the above suit against both of you for recovery of an amount of Rs.5,80,000/- and with subsequent interest and costs, other reliefs reliefs and the suit stands posted to **29-08-2025** for your appearance. You are hereby summoned to appear before the Hon'ble Court either in person or through duly instructed Advocate on **29-08-2025** at **10:30 A.M** in the above Hon'ble Court, failing which the matter will be heard and determined in your absence.

(By Order of the Hon'ble Court)
A.PADMAJA
Advocate,
Visakhapatnam.
Cell: 77996 66652

IN THE HON'BLE COURT OF THE II ADDL. CIVIL JUDGE (SENIOR DIVISION) AT: VISAKHAPATNAM
I.P. 12/2025

Between:
Pritam Kumar Jain, S/o. Amratlal K. Jain, Hindu, aged 30 years, R/at D.No.27-4-55/19, Flat No.404, 4th Floor, Arihant Towers, Main Road Poorna Market, Visakhapatnam-01 **...Petitioner**
And
R-1: K. Babuji, S/o. not known, Hindu, 38 years, Business, R/at D.No. 26-2-54, Poorna Market, Visakhapatnam-01,
R-2: Jogendra Kumar Jain, S/o. Not known, Hindu, 40 years, R/at D.No. 30-5-31, Dabagardens, Visakhapatnam-20.
R-3: G. Dharmesh, S/o. not known, Hindu, 34 years, R/at D.No.30-4-30, Visakhapatnam.
R-4: S. Bhuvanesh, S/o. late not known, Hindu aged 30 years, R/at D.No.27-2-50/6, Visakhapatnam,
R-5: P. Sunil Sharma, S/o. not known, Hindu, 52 years, R/at D.No.15-10-4, Visakhapatnam.
R-6: K. Venkata Mahalakshmi, W/o. not known, Hindu, 48 years, R/at D.No.12-1-70, Anakapalli.
R-7: Kanna Yadav, S/o. not known, Hindu, 39 years, R/at D.No.10-12-8, Main Road, Anakapalli.
R-8: N. Rakesh, S/o. not known, Hindu, 29 years, Business, Manikanta Jewellers, R/at D.No.10-8-11, Main Road, Anakapalli.
R-9: J. Kameshwari, W/o. not known, Hindu, 43 years, Business, Kameshwari Jewellers, R/at D.No.55-1-20, Seethammadhara, Visakhapatnam.
R-10: M. Hari Priya, W/o. not known, Hindu, 41 years, business, Hari Priya Jewellers, R/at Plot No.84, Main Road, MVP Colony, Visakhapatnam-17.
R-11: D. Sainath, S/o. not known, Hindu, 46 years, Business, Sainath Silver, R/at D.No.45-8-1, Dwaraka Nagar, Visakhapatnam-16,
R-12: E. Kondababu, S/o. not known, Hindu, 49 years, R/at D.No.18-364, Old Dairy Farm, Visakhapatnam-40,
R-13: Hari Krishna, S/o. not known, Hindu, aged 34 years, R/at D.No.12-1-54, Anakapalli.
R-14: Kamlakar, S/o. not known, Hindu, 50 years, R/at D.No. 44-2-8, Akkayapalem, Visakhapatnam-16.
R-15: Sree Kumar, S/o. not known, Hindu, 36 years, R/at Flat No. 303, RK Residency, NAD, Visakhapatnam.
R-16: Prasanth, S/o. not known, Hindu, 42 years, R/at D.No.25-8-29, Kurupa Market, Visakhapatnam-01.
R-17: Kireet M Jain, S/o. not known, Hindu, 52 years, R/at D.No. 12-1-9, Bhavanipuram, Vijayawada, Krishna Dist.
R-18: Bhabik, S/o. not known, Hindu, 38 years, R/at D.No.12-1-10, Sanbhar Silver House, Vijayawada.
R-19: Amrat Sarneshwar, S/o. not known, Hindu, 56 years, R/at Plot No.19, Sarneshwar Jewellers, Kolapur, Maharashtra.
R-20: Kushub, S/o. not known, Hindu, 46 years, Kushub Jewellers, R/at Plot No. 91 T. Nagar, Chennai.
R-21: Sanjay, S/o. not known, Hindu, 32 years, R/at R.R Enterprises, Plot No. 72, Agra, UP.
R-22: Subham, S/o. not known, Hindu, 42 years, R/at Anik Ornaments, Plot No. 101, Agra, U.P.
R-23: Prakash, S/o. not known, Hindu, 39 years, R/at Sundar Silver, D.No.25-8-22, Chittinagar, Vijayawada-01.
R-24: Shyam, S/o. not known, Hindu, 44 years, business, R/at D.No.55-8-22, P.R. Gold, Dwaraka Nagar, Visakhapatnam-16.
R-25: Lalitha Sree, W/o. not known, Hindu, 32 years, R/at D.No.12-1-54, Lalitha Sree Jewellers, Main Road, Anakapalli **...Respondents**

GENERAL NOTICE

The public are hereby informed that the above named petitioner filed the above I.P. 12/2025 on the file of the Hon'ble II Addl. Civil Judge (Senior Division) at Visakhapatnam to declare him as an insolvent and the matter stands posted to **16-09-2025** for hearing. So public are hereby informed that any objections can be raised in the above case before the Hon'ble Court on **16-09-2025** either in person or through an Advocate at **10:30 A.M.**

JAKKA NAGESWARA RAO, Advocate
Visakhapatnam, Cell: 95533 33205.

అన్నదాత సుఖీభవ నమోదు చేయించాలి

ప్రజాశక్తి -పద్మనాభం : పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల కింద ఆర్థికసాయానికి నోచుకోని రైతులు . గ్రామస్థాయిలో వ్యవసాయ సహాయకుల వద్దకు వెళ్లి భూమి ఆధారాలు, 1బి, ఆధార్ కార్డు వివరాలను తీసుకుని సచివాలయ్ న్ డిజిటల్ అసిస్టెంట్ వద్దకు వెళ్లి నమోదు చేయించాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఎం.వెంకటాచలం సూచించారు. మండలంలో దాదాపు 900మందికి ఆయా పథకాల కింద లబ్ది చేకూరలేదు. ప్రభుత్వాల అందిస్తున్న పిఎం కిసాన్, అన్నదాత సుఖీభవ పథకాల లబ్ధికి వెంటనే వివరాలు నమోదు చేయించుకోవాలన్నారు.

శారద ట్రస్ట్‌కు దివీస్ వితరణ



చెక్కు అందజేస్తున్న దివీస్ జిఎం కోటేశ్వరరావు

ప్రజాశక్తి -తగరపువలస : డి.శారద ట్రస్ట్‌కుభీమిలి మండలం చిప్పాడ దివీస్ సంస్థ రూ 4లక్షలు ఆర్థికసాయం అందించినట్లు దివీస్ జిఎం వైవిస్ కోటేశ్వరరావు ప్రకటనలో తెలిపారు.అల్లూరి జిల్లా అరకు వ్యాలీ, ముంచంగిపుట్టు మండలాల్లోని కొన్ని గ్రామాల్లో తాగు నీటి సదుపాయం కల్పించాలన్న ఉద్దేశ్యంతో శారద ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ తిరుపతిరావుకు ఆర్థికసాయం చెక్కును అందించారు. ముంచంగిపుట్ పరిసర ప్రాంతాలైన కిన్నంగూడా, బెడ్డుగూడా తది తర గిరిజన గ్రామాల్లో మూడు నెలల్లో తాగునీటి సదుపాయం కల్పిస్తామని తిరుపతిరావు తెలిపారు.

బాలికల సంరక్షణ గృహానికి నేవీ వెల్ఫేర్ అసోసియేషన్ చేయూత

ప్రజాశక్తి - అరిలోవ :చినగదిలిలోని ప్రభుత్వ బాలికల సంరక్షణ (జువైనల్ హోం ఫర్ గర్ల్స్) గహానికి నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ చేయూత అందించింది. అసోసియేషన్ సేవా కార్యక్రమాల్లో భాగంగా గదులకు సున్నాలు వేయించటంతో పాటు స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో అక్కడి బాలికలకు పోటీలు నిర్వహించి బహుమతులుగా ఇచ్చేందుకు కొన్ని వస్తువులను సమకూర్చి బుధవారం నేవీ వెల్ఫేర్ అండ్ వెల్నెస్ అసోసియేషన్ సభ్యులు చినగదిలిలోని బాలికల సంరక్షణ గృహన్ని సందర్శించి ఆర్వో ప్లాంటు, రిఫ్రిజిరేటర్, బాలికలకు నాప్ కిన్స్, దుస్తులు తదితర వస్తువులను అందజేశారు. కార్యక్రమంలో సంరక్షణ గృహ సూపరింటెండెంట్ సిహెచ్ నయోమి, డాక్టర్‌శోభారాణి, వెల్ఫేర్ అసోసియేషన్ ప్రతినిధులు రేఖ పాల్గొన్నారు.

పెట్టుబడి సాయంపై హర్షం

- ఎమ్మెల్యే గంటా ఆధ్వర్యాన రైతుల ట్రాక్టర్ల ర్యాలీ



ర్యాలీలో స్వయంగా ట్రాక్టర్ నడుపుతున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి -భీమునిపట్నం : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన హామీ మేరకు అన్నదాత సుఖీభవ, పిఎం కిసాన్ యోజన కింది ఈ విడత సాయం విడుదలపై రైతులు సంబరాలు చేసుకున్నారు. బుధవారం కూటమి ప్రభుత్వం రాష్ట్ర వ్యాపిత సంబరాల్లో భాగంగా బుధవారం చిట్టివలస ఫుట్ బాల్ గ్రౌండ్ నుంచి భీమిలి వ్యవసాయ మార్కెట్ యార్డు వరకు భారీ ట్రాక్టర్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు స్వయంగా ట్రాక్టర్ నడుపుతూ ఉత్సాహంగా ర్యాలీలో పాల్గొన్నారు ఎంఎంసి ఛైర్మన్ కురిమిన రామస్వామినాయుడు, వైస్‌ఛైర్మన్ పిన్నింటి జగన్నాథం, డైరెక్టర్లు, భీమిలి, ఆనందపురం, పద్మనాభం మండలాల కూటమి నాయకులు పాల్గొన్నారు.

పద్మనాభం : పెట్టుబడి సాయం విడుదలపై అన్నదాత సంబరాల్లో భాగంగా ఎమ్మెల్యే గంటా పిలుపు మేరకు మండల టిడిపి అధ్యక్షుడు కోరాడ రమణ ఆధ్వర్యంలో ప్రతి పంచాయతీ నుంచి మూడు ట్రాక్టర్లు, పదేసి బైక్‌లతో కూటమి నేతలు, రైతులు ర్యాలీకి బయలుదేరి వెళ్లారు. రేవిడి పెట్రోల్ బంక్ జంక్షన్‌కు చేరుకున్న వారంతా అక్కడి నుంచి భారీ ర్యాలీగా తరలివెళ్లారు. కార్యక్రమంలో కె.దామోదర్‌రావు, ఎం నందీశ్వరరావు, గంగరాజు, అప్పలనాయుడు ఆచారి పాల్గొన్నారు.

భూగర్భ విద్యుత్ కేబుల్ పనులకు శంకుస్థాపన

ప్రజాశక్తి- సీతమ్మధార : ఎపిఇపిడిసిఎల్ జోన్ 2 పరిధిలోని ఎన్ఎస్‌టిఎల్ సెక్షన్‌లో 33, 11కెవి అండర్ గ్రౌండ్ భూగర్భ కేబుల్స్ పనులకు బుధవారం 51వ వార్డులో మాధవధార అంబేద్కర్ కాలనీలో ఉత్తర ఎమ్మెల్యే పి.విష్ణుకుమార్‌రాజు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రూ.68 కోట్లతో ఏర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ కేబుల్‌తో విద్యుత్ వ్యవస్థను మరింత సురక్షితంగా, ఎటువంటి ప్రకృతి వైపరీత్యాలు వచ్చినా అంతరాయాలు లేకుండా విద్యుత్ సరఫరాకు ఆస్కారముంటుందన్నారు. ఈ సందర్భంగా పలు సమస్యలను స్థానికులు ఎమ్మెల్యే దృష్టికి తెచ్చారు. అనంతరం కేంద్ర ప్రభుత్వం రాయితీనిచ్చే పిఎం సూర్య ఘర్ పథకంపై ప్రజలకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో జోనల్ కమిషనర్ బొడ్డేపల్లి రాము, బిజెపి నాయకులు సునీల్ అగర్వాల్, యుజిసి జోన్2 ఇఇ బికె.నాయుడు, యుజిడి ఇఇ వేణుగోపాల్, డిఇఇ శివ సత్యనారాయణ, శ్రీనివాసరావు, ఎఇఇ వెంకటేశ్వరరావు, స్థానిక కార్పొరేటర్ రేయి వెంకటరమణ, వార్డు టిడిపి అధ్యక్షులు సనపల కీర్తి, సనపల వరప్రసాద్, లోహిత్‌రావు, గుడివాడ అప్పారావు, శ్యామల దీపిక , సునీల్ , సురేష్ బాబు ,పద్మజ పాల్గొన్నారు.

సినీ దర్శకుడు హిచ్‌కాక్‌కు నివాళి

ప్రజాశక్తి-సీతమ్మధార : ప్రపంచ మేటి సినీ దర్శకుల్లో ఒకరైన ఆల్ఫ్రెడ్ హిచ్‌కాక్ 126వ జయంతిని బుధవారం పౌర గ్రంథాలయం లో వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ముందుగా హిచ్‌కాక్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. కార్యదర్శి నరవ ప్రకాశరావు మాట్లాడుతూ తన చిత్రాల ద్వారా సందేశాన్నే కాకుండా కామీడీ సస్పెన్స్ థ్రిల్లింగ్ చూపించడంలో హిచ్‌కాక్‌కు ఎవ్వరూ సాటి రారన్నారు. కథను ఎన్నుకోవడంలో సస్పెన్స్ ఉండేలా జాగ్రత్తలు తీసుకొనే వారన్నారు. అందుకే ఆయనను మాస్టర్ ఆఫ్ సస్పెన్స్ అని పిలిచేవారన్నారు. ఆయన చిత్రాలన్నీ ఆణిముత్యాలేనని, నేటి తరానికి మార్గదర్శకులుగా నిలిచారన్నారు. సినిమా స్క్రిప్ట్ మీద మంచి పట్టున్న ప్రపంచ దర్శకులలో హిచ్‌కాక్ ఒకరని కీర్తి గడించారన్నారు అనంతరం 1959లో హిచ్‌కాక్ .దర్శకత్వంలో రూపొందిన ఇంగ్లీష్ చిత్రం 'నార్త్ బై నార్త్ వెస్ట్'.చిత్రాన్ని ప్రదర్శించారు .అనంతరం చిత్ర సమీక్ష నిర్వహించారు. సమావేశంలో ఉపాధ్యక్షులు కృష్ణారావు, బి.చిన్నారావు, హుస్సన్, అనకాపల్లి ఫిల్మ్ సొసైటీ కార్యదర్శి అజయకుమార్, సత్యవతి, ప్రభుదాస్ చాట్ల బాబురావు రెడ్డి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

బీచ్‌లో అపస్మారక స్థితిలో వ్యక్తి

ప్రజాశక్తి - ఆరిలోవ : ఆరిలోవ స్టేషన్ పరిధి సాగర్ నగర్ రాడిసన్ బ్లూ హోటల్ సమీపంలో బీచ్ దగ్గర పొదల్లో ఒక వ్యక్తి అపస్మారక స్థితిలో ఉన్నట్లు ఆరిలోవ పోలీసులు తెలిపారు. స్థానికులు 108 సమాచారం ఇవ్వగా కెజిహెచ్‌కు తరలించినట్లు, తెలిపారు. ఆ వ్యక్తి పాయిజన్ తీసుకున్నట్లు అనుమానిస్తు న్నామని, ప్రస్తుతం అపస్మారక స్థితిలో ఉన్నట్లు తెలిపారు. వ్యక్తికి సంబంధీకులెవరైనా . ఆరిలోవ పోలీస్ స్టేషన్‌లో సంప్రదించాలని సిఐ హెచ్.మల్లేశ్వరరావు సూచించారు.

మద్యం బాటిళ్లు స్వాధీనం

ప్రజాశక్తి-రాయవరం : మండలంలో కోరుప్రోలు గ్రామంలో అక్రమంగా మద్యం అమ్ముతున్నారని వచ్చిన సమాచారం మేరకు బుధవారం ఉదయం ఒక వ్యక్తిపై దాడి నిర్వహించగా సదరు వ్యక్తి దగ్గర 15 మద్యం బాటిళ్లను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ విభూషణరావు తెలిపారు. నిందితునిపై కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

30 మద్యం సీసాలు సీజ్

నక్కపల్లి: 30 మద్యం సీసాలు సీజ్ చేసినట్లు ట్రైనీ ఎస్ఐ సాహిబా అంజుమ్ తెలిపారు. బుధవారం ఆమె మాట్లాడుతూ, మండలంలో అమలాపురం గ్రామం సమీపంలో ఒక వ్యక్తి వద్ద 30 మద్యం సీసాలు ఉండడంతో, వాటిని సీజ్ చేసి అతనిపై కేసు నమోదు చేసి అరెస్టు చేసినట్లు ట్రైనీ ఎస్ఐ వెల్లడించారు. అక్రమంగా మద్యం విక్రయించినా, బెల్ట్ షాపులు నిర్వహించినా చర్యలు తప్పవని హెచ్చరించారు.

గంజాయి నిందితుడు అరెస్టు

ప్రజాశక్తి-రోలుగుంట:పరారీలో ఉన్న గంజాయి నిందితుడిని అరెస్టు చేసినట్లు రోలుగుంట ఎస్సై రామకృష్ణారావు బుధవారం తెలిపారు. 20 కేజీల గంజాయి కేసులో గత మూడు నెలలుగా తప్పించుకు తిరుగుతున్న నిందితుడు అల్లూరి జిల్లా చింతపల్లి మండలం భౌతి గ్రామానికి చెందిన కిల్లో మచ్చరాజును అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించామన్నారు. దీంతో మేజిస్ట్రేట్ 14 రోజుల రిమాండ్ వచ్చినట్లు తెలిపారు

ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు అందజేత

ప్రజాశక్తి-గోపాలపట్నం : ముఖ్యమంత్రి సహాయనిధి కింద మంజూరైన ఆర్థికసాయం చెక్కులను బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబు లబ్దిదారులకు అందజేశారు.. 89వ వార్డు సంతోష్‌నగర్‌కు చెందిన షేక్ బీబీకి రూ.25వేలు అలాగే 90వ వార్డు బాజీ జంక్షన్‌కు చెందిన కడగల భార్గవికి రూ.25వేలు, 92వ వార్డు ఎస్సీ బిసి కాలనీకి చెందిన ఎద్దు గంగమ్మకు రూ.32,527. చెక్కులను పంపిణీచేశారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ దాడి వెంకటరమేష్, టిడిపి నాయకులు కంపర ఆనంద్, యలమంచిలి ప్రసాద్, శరగడం అరుణ్‌కుమార్, దాడి సురేష్, పి.సీతారాం, కూటమి నేతలు, తదితరులు పాల్గొన్నారు

సిపిఐ రాష్ట్ర మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి - ఆరిలోవ : ఈనెల 23 నుంచి 25 వరకు మూడు రోజుల పాటు ప్రకాశం జిల్లా ఒంగోలులో జరగనున్న సిపిఐ 28వ రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని ఆ పార్టీ విశాఖ జిల్లా కార్యదర్శి ఎస్.రెహ్మాన్ పిలుపునిచ్చారు. బుధవారం ఆరిలోవ అంబేద్కర్ కూడలిలో మహాసభల వాల్‌పోస్టర్లను ఆవిష్కరించారు కార్యక్రమంలో సిపిఐ నాయకులు దేవుడమ్మ, కాసుబాబు, కె.లక్ష్మణరావు, రాము, బి.పుష్పలత, కనకరాజు పాల్గొన్నారు.

ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు

ప్రజాశక్తి - అరిలోవ : నగరంలోని పాత డెయిరీ ఫారం ప్రాంతంలోని విశాఖ వ్యాలీ పాఠశాలలో బుధవారం కృష్ణాష్టమి వేడుకలు వైభవంగా నిర్వహించారు. ఐకాన్ క్యాంపస్‌లో ప్రిన్సిపల్ డాక్టర్ ఈశ్వరి ప్రభాకర్ ఆధ్వర్యంలో కృష్ణుని విగ్రహానికి ప్రత్యేక పూజలు చేశారు. స్వామికి వెన్న తినిపించారు. విద్యార్థుల కరతాళధ్వనుల మధ్య ప్రిన్సిపల్ ఈశ్వరి ప్రభాకర్ ఉట్టెను కొట్టారు. ఈ సందర్భంగా చిన్నారుల కృష్ణుడు, రాధిక, గొల్లభామల వేషధారణలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. చిన్నారుల నృత్యం ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

పెందుర్తి తహశీల్దార్‌గా వెంకటప్పారావు

ప్రజాశక్తి- పెందుర్తి : పెందుర్తి తహశీల్దార్‌గా ఐ వెంకట అప్పారావు బుధవారం ఉద్యోగ బాధ్యతలు చేపట్టారు. అల్లూరి జిల్లా అరకు మండలం నుంచి పెందుర్తి బదిలీపై వచ్చారు ఈ సందర్భంగా మాట్లాడుతూ భూపరిరక్షణకు ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటానని, ప్రజలకు ఏ సమస్యలున్నా నేరుగా తనను సంప్రదించవచ్చన్నారు. గతంలో అనకాపల్లిలో పనిచేసిన అనుభవం ఉందన్నారు

బలవంతపు భూసేకరణ దుర్మార్గం

- 78వ వార్డు సిపిఎం కార్పొరేటర్ డాక్టర్ బి.గంగారావు
- నేటినుంచి సేకరించిన భూముల్లో వంటావార్పు నిరసన



భూములను పరిశీలిస్తున్న సిపిఎం కార్పొరేటర్ గంగారావు తదితరులు

ప్రజాశక్తి -పద్మనాభం : ఎంఎస్ఎంఇ పార్కుల ఏర్పాటు కోసమని ప్రజాభీష్టానికి వ్యతిరేకంగా రైతుల నుంచి బలవంతపు భూసేకరణ చట్టవిరుద్ధమని జివిఎంసి 78వ వార్డు సిపిఎం కౌన్సిలర్ డాక్టర్ బి.గంగారావు మండిపడ్డారు. బుధవారం మండలంలోని కృష్ణాపురంలో సర్వేనెంబర్లు 88, 93ల్లో 66 ఎకరాల భూమిని దౌర్జన్యంగా గుంజుకోవడంతో పాటు రెండురోజులుగా ఆయా భూముల్లోని తోటలను జెసిబి, ప్రొక్లెయినర్లతో రెవెన్యూ, ఎపిఐఐసి అధికారులు కూల్చేస్తున్నారన్న సమాచారంతో ఆయా భూములను పరిశీలించారు. ఈ సందర్భంగా డాక్టర్ గంగారావు మాట్లాడుతూ, దళిత, బలహీన వర్గాల పేద రైతులు 50 ఏళ్లుగా నుండి టేకు, నీలగిరి, జీడి తోటలు వేసుకొని జీవనం సాగిస్తున్న భూముల్లో గ్రామసభ తీర్మానం, ప్రజాభిప్రాయ సేకరణ, పర్యావరణ అనుమతులు వంటి ప్రక్రియలేవీ చేపట్టకుండా చట్టాలు, నిబంధనలను ఉల్లంఘించి ఎంఎస్ఎంఇ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రయత్నించడం, దానికి భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు శంకుస్థాపన చేయడం చట్టవిరుద్ధమన్నారు. ఇపుడు భూసేకరణ జరగకుండానే ఆయా భూములను దౌర్జన్యంగా లాక్కొని, అందులోని ఆస్తులను ధ్వంసం చేసి చదును చేయడం దుర్మార్గమన్నారు. తక్షణమే రెవెన్యూ, ఎపిఐఐసి అధికారులు తమ చర్యలను ఉపసంహరించుకోకుంటే గురువారం నుంచే ఆయా భూముల వద్ద రైతులు వంటావార్పు నిరసన చేపడతారన్నారు. ఉప సర్పంచ్ బి.అప్పలనాయుడు. సుంకర నారాయణరావు, గాడు అప్పలరాజు, ఎం. పైడినాయుడు, ఎన్. రాంబాబు, చిన్న పాల్గొన్నారు.

ఫెర్టిలిటీ సెంటర్ల ఆకస్మిక తనిఖీ



ఫెర్టిలిటీ సెంటర్లలో వివరాలు పరిశీలిస్తున్న డిఎం హెచ్ఓ

ప్రజాశక్తి- సీతమ్మధార :నగరంలోని సంతానోత్పత్తి కేంద్రాలను బుధవారం జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తన బృందంతో ఆకస్మిక తనిఖీ చేశారు. అక్షయ ఐవిఎఫ్, రోషిణి ఫెర్టిలిటీ, లైఫ్ ఫెర్టిలిటీ, నికిత హాస్పిటల్ తదితర ఫెర్టిలిటీ కేంద్రాలను సందర్శించి, వాటి రిజిస్ట్రేషన్ పత్రాలు, ఇతర రికార్డులను తనిఖీ చేశారు. ఇప్పటి వరకు ఎంత మందికి సంతానోత్పత్తి చికిత్స చేసారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. పేదవారికి తక్కువ రుసుముతో సేవలు అందించాలని అక్కడి గైనకాలజిస్టులకు సూచించారు. ఎప్పటికప్పుడు వాస్తవ సమాచారం అందచేయాలని, లేని పక్షంలో చర్యలుంటాయని హెచ్చరించారు. ధరలపట్టిక ప్రదర్శించాలని సూచించారు. పిసి అండ్ పిఎన్డిటి రిజిస్ట్రేషన్ సర్టిఫికేట్, ఫారం-ఎఫ్లను తనిఖీ చేసి ఐఇసి బోర్డులు నిర్దేశించిన ప్రదేశంలో ఉంచాలని ఆదేశించారు.రిజిస్ట్రేషన్ రెన్యువల్ చేసుకోవాలని ఆదేశించారు. సందర్శనలో డిపిఎంఒ డాక్టర్ .బి.ఉమావతి, డెమో బి.నాగేశ్వర రావు పాల్గొన్నారు.

ర్యాగింగ్కు దూరంగా ఉండాలి



ర్యాలీలో గీతం విద్యార్థులు

ప్రజాశక్తి-మధురవాడ : ర్యాగింగ్ వంటి విషసంస్కృతికి విద్యార్థులు దూరంగా ఉండాలని గీతం డీమ్డ్ వర్సిటీ ప్రోవైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వై.గౌతంరావు పిలుపునిచ్చారు. బుధవారం గీతంలో ర్యాగింగ్పై అవగాహనకు నిర్వహించిన ర్యాలీని జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ర్యాగింగ్ నిరోధానికి నిర్దేశించిన చట్టాలను విద్యార్థులకు వివరించారు. విద్యార్థుల మధ్య స్నేహ సంబంధాలు, సుహృద్భావ పోటీ వాతావరణం ఉండాలన్నారు. కార్యక్రమంలో గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజి డైరక్టర్ ప్రొఫెసర్ కె.నాగేంద్రప్రసాద్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్విజి.రెడ్డి, గీతంలోని వివిధ విభాగాధిపతులు, ఎన్ఎస్ఎస్ పోగ్రామ్ ఆఫీసర్లు, విద్యార్థులు పాల్గొన్నారు. ర్యాగింగ్ వ్యతిరేక నినాదాలతో ర్యాలీ చేశారు.

పిఎసిఎస్ చైర్మన్కు అభినందన



నాగరాజును అభినందిస్తున్న ఎమ్మెల్యే గంటా

ప్రజాశక్తి - ఆనందపురం : వేములవలస పిఎసిఎస్ చైర్మన్ రౌతు నాగరాజును భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు అభినందించారు. చైర్మన్గా బాధ్యతలు స్వీకరించిన తర్వాత ఎమ్మెల్యే గంటాను ఆయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. భీమిలి జనసేన ఇన్ఛార్జి రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు డైరెక్టర్ డాక్టర్ సందీప్ పంచకర్ల ఆదేశాల నియోజకవర్గ నాయకులు శాఖరి శ్రీనుబాబు ఆధ్వర్యంలో, పిఎసిఎస్ చైర్మన్ పదవి జనసేనకు కేటాయించడంపై కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు తమ్మిన అప్పలరాజు, నక్క శ్రీధర్, ప్రధాన కార్యదర్శి కోరుకొండ మూర్తి, ఉపాధ్యక్షులు బాలు, బొద్దాపు గోవింద్, ప్రశాంత్ కుమార్, నాని, ఆల్తి రాజు, సురేష్ కుమార్, వంశీ పాల్గొన్నారు.

వేతన బకాయి చెల్లించాలి

- సిఐటియు ఆధ్వర్యాన సినర్జీస్ కార్మికుల ర్యాలీ



ర్యాలీ చేస్తున్న సినర్జీస్ కార్మికులు

ప్రజాశక్తి- గాజువాక : ఆరు నెలల వేతన బకాయి చెల్లింపు, ఇతర సమస్యలను పరిష్కరించాలని కోరుతూ సిఐటియు ఆధ్వర్యాన సినర్జీస్ కంపెనీ కార్మికులు బుధవారం ర్యాలీ నిర్వహించారు. రాజీవ్ నగర్ నుంచి కూర్మన్నపాలెం వరకు నిర్వహించిన ర్యాలీ సందర్భంగా సిఐటియు జిల్లా అధ్యక్షులు కెఎం శ్రీనివాస్ మాట్లాడుతూ సినర్జీస్ కంపెనీ కార్మికులకు ఆరు నెలల నుంచి వేతనాలు చెల్లించకపోవడం అన్యాయమని, పనిచేసిన కార్మికుల కుటుంబాలు ఎలా బతకాలని కంపెనీ యాజమాన్యాన్ని ప్రశ్నించారు. బోనస్ చెల్లించపోవడం, పిఎఫ్, ఇఎస్ఐ ఖాతాలకు డబ్బులు కట్టకపోవడం దుర్మార్గమన్నారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు, సినర్జీస్ ఎంప్లాయిస్ యూనియన్ గౌరవాధ్యక్షులు ఎం రాంబాబు మాట్లాడుతూ దేశంలోనే కాకుండా ప్రపంచంలోనే ప్రఖ్యాతిగాంచిన సినర్జీస్ కంపెనీ తమ కార్మికుల వేతనాలు చెల్లించకపోవడం సిగ్గుచేటని, కార్మికుల సమస్యలను యాజమాన్యం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమన్నారు. బస్సౌకర్యాన్ని కూడా నిలుపుదల చేశారన్నారు. వేతనాలు చెల్లింపుతోపాటు ఇతర సమస్యలను తక్షణమే పరిష్కరించకుంటే ఆందోళన తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో కంపెనీ కార్మిక యూనియన్ అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి దాసు, ట్రెజరర్ ఎండి బషీర్ పాల్గొన్నారు.

స్మార్ట్మీటర్లతో దోపిడీ



ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేస్తున్న నేతలు

ప్రజాశక్తి- సీతమ్మధార : స్మార్ట్మీటర్లతో విద్యుత్ చార్జీలను భారీగా పెంచి ప్రజలను దోచుకునేందుకు అదానీ కంపెనీకి రాష్ట్ర ప్రభుత్వం మార్గం చూపుతోందని దళిత గిరిజన బలహీన వర్గాల ప్రజా సంఘాలు నేతలు ఆక్షేపించారు. బుధవారం రామ టాకీస్ దరి అంబేద్కర్ భవనంలో ప్లకార్డులు పట్టుకుని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా దళిత నాయకులు జెవి ప్రభాకర్, మద్దెల సుబ్బన్న మాట్లాడుతూ ప్రతిపక్షంలో ఉన్నప్పుడు స్మార్ట్మీటర్లను పగలగొట్టండని పిలుపునిచ్చిన ప్రస్తుత రాష్ట్ర మంత్రి లోకేష్, ఇపుడు నోరు విప్పడం లేదేమని ప్రశ్నించారు. ఇప్పటికే ట్రూఅప్, ఇంధన సర్దుబాటు పేరుతో విపరీతంగా పెరిగిన ఛార్జీలతో అల్లాడిపోతున్న వినియోగదారులకు ముఖ్యంగా చిరు వ్యాపారులు, సామాన్యులు, రైతులకు స్మార్ట్మీటర్లతో ఇబ్బందులు తప్పవన్నారు. స్మార్ట్ మీట్లను బిగిస్తే పగలగొట్టాలని పిలుపునిచ్చారు.

ఎల్జి పాలిమర్స్ నిరసనకారులపై కేసులు ఎత్తివేత



ఎమ్మెల్యే గణబాబుకు కృతజ్ఞతలు చెబుతున్న బాధితులు

ప్రజాశక్తి-గోపాలపట్నం : ఎల్జి పాలీమర్స్ విషవాయువులు విడుదల సమయంలో పెద్ద ఎత్తున ప్రాణనష్టం జరిగింది. ఈ నేపథ్యంలో వెంకటాపురం గ్రామానికి చెందిన 32 మంది యువకులు కంపెనీ యాజమాన్యంపై తీరుపై నిరసన వ్యక్తం చేయగా,వారిపై కేసు నమోదైంది. దీంతో నాలుగేళ్లుగా ప్రభుత్వం ఉద్యోగాలకు దరఖాస్తులు చేసుకోలేక, అలాగే విదేశాలకు వెళ్లలేక ఉపాధిని కోల్పోయారు. స్థానిక ఎమ్మెల్యే గణబాబు చొరవతో ప్రభుత్వం వీరిపై ఉన్న కేసులను ఇటీవలే ఎత్తివేసింది. బుధవారం క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే గణబాబును కలిసి కృతజ్ఞతలు తెలిపారు. తమపై ఉన్న కేసులు ఎత్తివేయడంతో భవిష్యత్తుపై ఆశ చిగురించిందని ఆశభావం వ్యక్తంచేశారు.

నల్లబ్యాడ్జీలతో అధ్యాపకుల నిరసన



నిరసన వ్యక్తం చేస్తున్న అధ్యాపకులు, సిబ్బంది

ప్రజాశక్తి -భీమునిపట్నం : తమ సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ కొద్దిరోజులుగా స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది నల్లబ్యాడ్జీలు ధరించి భోజన విరామ సమయంలో చేపడుతున్న నిరసన బుధావరం ఐదోరోజు కూడా కొనసాగింది. ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో బదిలీలను వెంటనే చేపట్టాలని, జిఒ 42 రద్దు చేయాలని, ఐఆర్ ప్రకటించాలని, డిగ్రీ కళాశాలల్లో ఖాళీగా ఉన్న ప్రిన్సిపల్ పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు. ఈనెల 18న విజయవాడ ధర్నా చౌక్ వద్ద ధర్నాను జయప్రదం చేయాలని జిసిజిటిఎ జిల్లా అధ్యక్షులు విష్ణుమూర్తి పిలుపునిచ్చారు.

పార్కు అభివృద్ధి పనులకు శంకుస్థాపన



శంకుస్థాపన చేస్తున్న కార్పొరేటర్ శ్రావణి

ప్రజాశక్తి- సీతమ్మధార : పోర్టు స్టేడియం ఎదురుగా సర్వీస్ రోడ్డు, ఎన్జీవోస్ కాలనీ హైవే రోడ్డును ఆనుకొని ఉన్న గ్రీన్బెల్ట్ ఏరియాలో రూ.20 లక్షలతో పార్కు అభివృద్ధి పనులకు స్థానిక టిడిపి కార్పొరేటర్ ముక్క శ్రావణి బుధవారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజాసమస్యల పరిష్కారం, వార్డు అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వార్డు టిడిపి అధ్యక్షులు ముక్కా కిషోర్కుమార్, జివిఎంసి ఎఇఇ హారిక, సచివాలయ ఎమినిటీ లావణ్య, కూటమి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజాశక్తి 5
గురువారం 14 ఆగస్టు 2025

ఆటో కార్మికులకు ప్రత్యామ్నాయ ఉపాధి కల్పించాలి

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి కోటేశ్వరరావు

ప్రజాశక్తి-పరవాడ

ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తున్న నేపథ్యంలో ఆటో డ్రైవర్ల ఉపాధి దెబ్బతింటుందని, వారికి ప్రత్యామ్నాయ ఉపాధి అవకాశాలు కల్పించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి.కోటేశ్వరరావు డిమాండ్ చేశారు. మండలంలోని లంకెలపాలెం జంక్షన్లో బుధవారం ఆటో కార్మికులతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు రాష్ట్ర కార్యదర్శి జి కోటేశ్వరరావు మాట్లాడుతూ నిరుద్యోగులకు ప్రభుత్వం ఉపాధి కల్పించకపోయినా అనేకమంది ప్రైవేట్ ఫైనాన్స్ దగ్గర అప్పులు చేసి బ్యాంకుల దగ్గర లోన్ తీసుకొని ఆటోలు కొనుగోలు చేసి ప్రతినెల ఫైనాన్సర్లకి కిస్తీ చెల్లిస్తూ కుటుంబాలను పోషించుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో సుమారు పది లక్షల మంది ఆటో డ్రైవర్లగా స్వయం ఉపాధి పొందుతున్నారన్నారు. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పిస్తే వీరికి బేరాలు తగ్గి ఉపాధికి దెబ్బతింటుందని చెప్పారు. ఉచిత బస్సు ప్రయాణానికి ఆటో కార్మికులు వ్యతిరేకం కాదని, ఎన్నికల్లో ఆటో కార్మికులకు ఇచ్చిన హామీల అమలు చేయాలని డిమాండ్ చేశారు. డ్రైవింగ్ లైసెన్స్ ఉన్న ప్రతి ఆటో కార్మికుడికి వాహన మిత్ర పథకం కింద సంవత్సరానికి రూ.25వేలు ఇచ్చి ఆదుకోవాలని కోరారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పెంచిన పెట్రోల్, డీజిల్, గ్యాస్‌పై విధించిన వ్యాట్ తగ్గించాలని, జీవో నెంబర్ 21ను రద్దు చేయాలని, అన్ని రకాల పెంచిన ఫీజులు పెనాల్టీలు, ఇన్సూరెన్స్ ప్రీమియం తగ్గించాలని విజ్ఞప్తి చేశారు. వాహన కొనుగోలుకు బ్యాంకుల ద్వారా నాలుగు లక్షల రూపాయలు సబ్సిడీతో కూడిన వడ్డీ లేని రుణాలు మంజూరు చేయాలన్నారు. ఆటో కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గనిశెట్టి సత్యనారాయణ, సముద్రాలు, రాంబాబు, రాము, బాబురావు, శ్రీను, ఆటో కార్మికులు పాల్గొన్నారు.



ఆటో కార్మికులతో మాట్లాడుతున్న కోటేశ్వరరావు

బకాయి పేమెంట్లు చెల్లించాలి

ప్రజాశక్తి-అనకాపల్లి : గత ప్రభుత్వ హయాంలో వేసిన పంచాయితీ రోడ్లు, స్మశాన వాటికల బకాయి పేమెంట్లు తక్షణమే చెల్లించేలా చర్యలు తీసుకోవాలని శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ జిల్లా నీటి యాజమాన్య సంస్థ ప్రాజెక్టు డైరెక్టర్ పూర్ణిమ దేవిని కోరారు. స్థానిక రింగ్ రోడ్‌లో ఉన్న జనసేన పార్టీ కార్యాలయంలో జిల్లా నీటి యాజమాన్య సంస్థ పిడి పూర్ణిమ దేవి శాసనసభ్యులు రామకృష్ణను మర్యాదపూర్వకంగా కలిశారు. 2014-2019 జరిగిన పంచాయతీ రోడ్లు, స్మశాన వాటికల విత్ హెల్డ్ పేమెంట్స్ చెల్లింపులకు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో అనకాపల్లి, కశింకోట మండలం లబ్ధిదారులు పాల్గొన్నారు.

సత్తమ్మ తల్లిని దర్శించుకున్న కొణతాల

స్థానిక దాసరి గడ్డ రోడ్డులో ఉన్న సత్తమ్మ తల్లి పండగను పురస్కరించుకొని బుధవారం శాసనసభ్యులు కొణతాల రామకృష్ణ ఆలయానికి వెళ్లి అమ్మవారిని దర్శించి తీర్థప్రసాదాలు స్వీకరించారు. వీరిని ఆలయ కమిటీ సభ్యులు అమ్మవారి జ్ఞాపకం అందజేసి సత్కరించారు.

బల్లాకు ఉత్తమ విశిష్ట సేవా పురస్కారం

ప్రజాశక్తి-అనకాపల్లి : ఉద్యోగ విరమణ అనంతరం సామాజిక సేవ చేస్తున్న వారికి విశాఖ కోటక్ లైఫ్ ఏపీ సి బ్యాంక్ సిల్వర్ జూబ్లీ వేడుకల సందర్భంగా ఇచ్చే ఉత్తమ విశిష్ట సేవ ఆత్మీయ పురస్కారం అనకాపల్లి సిద్ధార్థ సోషల్ సర్వీస్ అండ్ కల్చరల్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బల్లా నాగభూషణానికి అందజేసింది. విశాఖపట్నం పౌర గ్రంథాలయ ఫంక్షన్ హాలులో బుధవారం నిర్వహించిన అవార్డుల బహుకరణలలో ఏసిపి బ్యాంకు మేనేజింగ్ డైరెక్టర్ పల్లి సందీప్ రెడ్డి చేతులమీదుగా దుశ్శాలువా కప్పి జ్ఞాపికతో సత్కరించి విశిష్ట ఉత్తమ సేవా పురస్కారాన్ని ప్రదానం చేశారు. కార్యక్రమంలో ఆర్గనైజింగ్ ప్రధాన కార్యదర్శి భట్టి హేమమాలిని పాల్గొన్నారు.

సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శిగా తాకాసి

ప్రజాశక్తి-అనకాపల్లి : సిపిఐ అనకాపల్లి జోనల్ కార్యదర్శిగా తాకాసి వెంకటేశ్వరరావు, సహాయ కార్యదర్శిగా వైఎన్.భద్రం ఎన్నికయ్యారు. అనకాపల్లిలో జరిగిన సిపిఐ జోనల్ మహాసభ కమిటీ సభ్యులుగా కోరిబిల్లి శంకర్రావు, శ్రీరామదాసు అబ్బులు, కరణం మాణిక్యాలరావు, కొమ్మనాపల్లి వెంకటరమణ, పి.నూక ప్రసాద్ తదితరులు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు.

విశాఖ డైయిరీ పార్లర్ ప్రారంభం

ప్రజాశక్తి-కశింకోట : మండలంలోని బయ్యవరం గ్రామంలో విశాఖ డెయిరీ రూరల్ మిల్క్ పార్లర్ అండ్ డిస్ట్రిబ్యూషన్ సెంటర్‌ను డెయిరీ చైర్మన్ ఆడారి ఆనంద్ కుమార్ చేతుల మీదుగా బుధవారం ప్రారంభించారు. కార్యక్రమం విశాఖ డెయిరీ డైరెక్టర్ పిల్లా రమాకుమారి, చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ కెవి ప్రసాద్, మార్కెటింగ్ అసిస్టెంట్ జనరల్ మేనేజర్ హరి, చీఫ్ మేనేజర్ సిహెచ్.సోమునాయుడు, పాలకవర్గ సభ్యులు పాల్గొన్నారు.


విశాఖ డెయిరీ పార్లర్‌ను ప్రారంభించిన చైర్మన్ ఆనందకుమార్

ఉపాధి అవకాశాలు అందిపుచ్చుకోవాలి


జాబ్ మేళాలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి

ప్రజాశక్తి-దేవరాపల్లి : గ్రామీణ నిరుద్యోగ యువత ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలని ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి అన్నారు. స్థానిక ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో రాష్ట్ర నైపుణ్య అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో బుధవారం మెగా జాబ్ మేళా నిర్వహించారు. దీనిని ఎమ్మెల్యే బండారు జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ, ఉపాధి కల్పనే ధ్యేయంగా కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. ఈ జాబు మేళాలో 15 కంపెనీలు తరపున ప్రతినిధులు పాల్గొన్నారు. 257 మంది నిరుద్యోగ యువత ఇంటర్వ్యూలకు హాజరు కాగా, 122 మందికి ఉద్యోగ నియమక పత్రాలను అందజేశారు. మాజీ ఎంపీపీ కిలపర్తి భాస్కరరావు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి సంస్థ కన్వీనర్ ఎన్.గోవిందరావు, ఎంపీడీవో ఎంవి సువర్ణరాజు, ఎంఇఒ సిహెచ్.ఉమ, కె.కోటపాడు సిఐ పైడం నాయుడు, ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ బి.రాధ, స్థానిక సర్పంచ్ సబ్బవరపు పెంటమ్మ, మాడుగుల మార్కెట్ కమిటీ చైర్మన్ పుప్పాల అప్పలరాజు, రైవాడ జలాశయం చైర్మన్ పోతల పాత్రు నాయుడు, టిడిపి మండల అధ్యక్ష, కార్యదర్శులు పెద్దాడ వెంకటరమణ, దొగ్గ దేముడు నాయుడు, శరఖాన సూర్యనారాయణ, పూడి సత్యారావు, చామంతుల వెంకన్న దొర, బంధం అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

అసంపూర్తి నిర్మాణాలను పూర్తి చేయాలి


సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే రాజు

ప్రజాశక్తి-చోడవరం : గ్రామాల్లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను గుర్తించి పూర్తి చేయాలని ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు అన్నారు. 2014 నుండి 2019 వరకు ప్రభుత్వ నిధులు ద్వారా అనేక అభివద్ధి పనులు చేసిన కాంట్రాక్టర్లకు బిల్లులు ఆగిపోవడంతో ప్రస్తుత కూటమి ప్రభుత్వం వారికి బిల్లులు విడుదల చేసే ప్రక్రియ చేపట్టడంతో చోడవరం నియోజకవర్గంలో 56 మంది కాంట్రాక్టర్లకు రూ.2 కోట్లు బిల్లులు విడుదలైన సందర్భంగా స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజు మాట్లాడుతూ గత ప్రభుత్వం కాంట్రాక్టర్లను ఇబ్బందులకు గురి చేసిందని, దీంతో అభివృద్ధి కుంటుపడిందని తెలిపారు. కాంట్రాక్టర్లకు బిల్లులు చెల్లించకపోతే అభివృద్ధి పనులు జరగవని, వారు అప్పుల పాలైతే ఎవరు ముందుకు వస్తారని ప్రశ్నించారు. అన్ని శాఖలకు సంబంధించిన అధికారులు ముందు అసంపూర్తిగా ఉన్న నిర్మాణాలను నివేదికలు తయారు చేయాలన్నారు. అనంతరం పనులు చేపట్టిన వెండర్లు ఎమ్మెల్యే రాజును ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జ్ ఎంపీడీవో శాంతారామ్, మాజీ జడ్పిటిసిలు కే సన్యాసిరావు, రాజన్ కొండనాయుడు, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, పిఆర్ అధికారులు పాల్గొన్నారు.

కాంట్రాక్టర్లు, వెండర్లతో ఎమ్మెల్యే సమావేశం

దేవరాపల్లి : నియోజకవర్గంలోని నాలుగు మండలాల్లో 2014-19 మధ్య చేసిన పనులకు బిల్లులు పెండింగ్‌లో నేపథ్యంలో ఈ అంశంపై స్థానిక ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి బుధవారం కాంట్రాక్టర్లు, వెండర్లతో కలిసి అధికారులు సమక్షంలో ఎంపీడీవో కార్యాలయం సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొత్తం 238 పనులకు రూ.86,96,323 నిధులు విడుదల అయ్యాయని, ఇవి కాంట్రాక్టర్లు, వెండర్లకు త్వరితగతిన చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. సమావేశంలో ఎంపీడీఓ ఎం.వి. సువర్ణరాజు, మాడుగుల ఎంపీడీవో కె.అప్పారావు, ఉపాధి హామీ, పంచాయతీరాజ్ అధికారులు పాల్గొన్నారు.

దార్లపూడిలో 'పొలం పిలుస్తోంది'

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలోని దార్లపూడి గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి సౌజన్య మాట్లాడుతూ నాట్లు వేసే సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు భూసారాన్ని అనుసరించి తగిన విధంగా ఎరువులు పిచికారీ చేసుకునే విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో వ్యవసాయ సహాయకులు రాకేష్, పోలిశెట్టి శ్రీను, పునపోలు సతీష్, శివ, రంగనాథ్, రైతులు పాల్గొన్నారు.


మీడియా సమావేశంలో వివరాలు వెల్లడిస్తున్న డిఎస్‌పి శ్రావణి

17 కేజీల గంజాయి పట్టివేత

నలుగురు అరెస్టు

ప్రజాశక్తి-అనకాపల్లి రూరల్ : విశాఖ ఏజెన్సీ నుండి బెంగుళూరుకు కారులో తరలిస్తున్న 17 కేజీల గంజాయిని పోలీసులు పట్టుకొని, నలుగురు నిందితులను అరెస్టు చేశారు. ఈ మేరకు డిఎస్‌పి శ్రావణి బుధవారం మీడియా సమావేశంలో కేసు వివరాలు వెల్లడించారు. బట్లపూడి జంక్షన్ వద్ద పోలీసులు వాహనాల తనిఖీలు చేస్తుండగా అటుగా వస్తున్న కారును తనిఖీ చేశారు. కారు డిక్కీలో 17 కేజీలు గంజాయి పట్టుబడింది. బెంగళూరు నుండి అరకు వచ్చి డుంబ్రిగూడ మండలం పొడ్డగూడ గ్రామానికి చెందిన కొర్ర గోపి నుండి 17 కిలోల గంజాయి కొనుగోలు చేసి కారు డిక్కీలో దాచిపెట్టి బెంగళూరుకు రవాణా చేస్తుండగా పట్టుబడింది. కారులో గంజాయి తరలిస్తున్న మోహన్, మిథున్, అరవింద్, మనోజ్ చంద్రశేఖర్‌లను అదుపులోకి తీసుకున్నారు. వారి నుండి 17 కిలోలు గంజాయి, ఒక కారు, మొబైల్ ఫోన్లు స్వాధీనం చేసుకున్నారు. గంజాయి పట్టుకున్న అనకాపల్లి రూరల్ ఎస్సై జి రవికుమార్, హెచ్‌సి సోంబాబు, పీసీలు శంకర్, వెంకట్రావులను డిఎస్‌పి అభినందించారు. రూరల్ సిఐ జి అశోక్ కుమార్ పాల్గొన్నారు.

రెవెన్యూ సమస్యలను పరిష్కరించాలి

ప్రజాశక్తి-కోటవురట్ల : రెవెన్యూ సమస్యలను ఎప్పటికప్పుడు పరిష్కరిస్తే ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో పాటు వ్యక్తిగత సమస్యలను రైతులు పరిష్కరించుకోగలుగుతారని తహశీల్దారు తిరుమలబాబు అన్నారు. బుధవారం సిబ్బందితో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవిన్యూ పరంగా ఎటువంటి సమస్యలు పెండింగ్‌లో ఉంటే సహించేది లేదని హెచ్చరించారు. సిబ్బంది అందుబాటులో వుంటూ క్షేత్రస్థాయి పరిశీలించి నిర్ణయాలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో డీటీ రమేష్, ఆర్ఐ మణికంఠ, పాల్గొన్నారు.

ఆగివున్న ఆటోను ఢీకొన్న అంబులెన్స్

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండలంలోని గోకులపాడు జాతీయరహదారిపై ఆగివున్న కూరగాయల ఆటోను అంబులెన్స్ ఢీకొట్టింది. ఈ ఘనటనలో ఘోర ప్రమాదం తప్పింది. ఎస్సై విభూషణరావు తెలిపిన వివరాలు ప్రకారం... బుధవారం ఉదయం చెన్నై నుండి కోల్‌కత్తా వైపు డెడ్‌బాడీ తీసుకెళుతున్న అంబులెన్స్ అతివేగంగా నడుపుతూ ఓవర్ టెక్ చేయుబోయి గోకులపాడు గ్రామంలో ఆగి ఉన్న కూరగాయలు ఆటో, రిక్షాని ఢీ కొట్టింది. ఈ సంఘటనలో ఆటో నుజ్జు నుజ్జు అవగా, రిక్షాలో ఉన్న వ్యక్తులకు స్వల్ప గాయాలయ్యాయి. ఆటో డ్రైవర్ కసిరెడ్డి నాగ సత్తిబాబుకు తీవ్ర గాయాలు కావడంతో నక్కపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అక్కడినుండి మెరుగైన చికిత్స కోసం అనకాపల్లి ఉషా ప్రైమ్ ప్రైవేట్ ఆసుపత్రి తరలించారు. అంబులెన్ డ్రైవర్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్ఐ తెలిపారు.

బిఎల్‌ఒ విధుల నుండి మినహాయించాలి

ప్రజాశక్తి-కె.కోటపాడు : గ్రామపంచాయతీ కార్యదర్శులను బూత్ లెవెల్ ఆఫీసర్ విధుల నుండి మినహాయించాలని కోరుతూ బుధవారం ఎంపీడీవో సాంబశివరావుకు వినతిపత్రం అందించారు. పంచాయతీ కార్యదర్శులు అనేక పనులతో సతమాతమవుతున్నామని, గ్రామాల్లో రక్షిత తాగునీటి సరఫరా, పారిశుధ్య నిర్వహణ, ఘన వ్యర్ధ పదార్థాల నిర్వహణ, ఇంటి పన్నులు వసూలు, తడి పొడి చెత్త సేకరణ గురించి ప్రజలకు అవగాహన కలిగించడం వంటి ఎన్నో పనులు నిర్వహిస్తున్నామని తెలిపారు. గ్రామ సచివాలయాలకు డిడిఓలుగా వ్యవహరిస్తూ, ప్రతిరోజు సిబ్బందిని పర్యవేక్షిస్తూ వివిధ సర్వేలతో పని ఒత్తిడికి గురవుతున్నామని పేర్కొన్నారు. ఇంతటి విస్తృతమైన పని భారం ఉన్నందున బిఎల్‌ఓ విధుల నుండి మినహాయించాలని కోరారు.


ఎంపిడిఒకు వినతిపత్రం ఇస్తున్న పంచాయతీ కార్యదర్శులు



ఎంపిపిగా ఎన్నికైన వెంకటలక్ష్మి

ఎంపిపిగా వెంకటలక్ష్మి ఎన్నిక

ప్రజాశక్తి-ఎస్.రాయవరం : మండల పరిషత్తు అధ్యక్షులుగా కొరుప్రోలు ఎంపిటిసి కేసుబోయిన వెంకటలక్ష్మి ఎన్నికైనట్లు ఎన్నికల అధికారి మనోరమ తెలిపారు. బుధవారం ఉదయం మండల పరిషత్ సమావేశ మందిరంలో జరిగిన ఎంపిపి ఎన్నికలో ఇండిపెండెంట్ అభ్యర్థిగా కొరుప్రోలు ఎంపిటిసి కేసుబోయిన వెంకటలక్ష్మి, వైసిపి అభ్యర్థి వియ్యపు సత్య సూర్య విజయలక్ష్మి పోటీ పడినట్లు చెప్పారు. వైసిపి అభ్యర్థికి ఏడు ఓట్లు రాగా, ఇండిపెండెంట్ అభ్యర్థి వెంకటలక్ష్మికి పదిఓట్లు రావడంతో వెంకటలక్ష్మిని ఎంపిపిగా ప్రకటిస్తున్నామని తెలిపారు. దీంతో ఇప్పటి వరకు వైసిపి చేతిలో ఉన్న ఎంపిపి పదవి చేజారినట్లయింది. స్థానిక సిఐ రామకృష్ణ, యస్ఐ విభీషణరావు పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు.

సూర్యఘర్ యోజనను వినియోగించుకోవాలి

ప్రజాశక్తి-కోటవురట్ల : గృహ విద్యుత్ వినియోగదారులు సూర్యఘర్ యోజన పథకాన్ని సద్వినియోగించుకోవాలని మండల విద్యుత్ శాఖ అధికారి పరమేశ్వరరావు అన్నారు. మండలంలోని బికె.పల్లి గ్రామంలో స్థానిక సర్పంచ్ లింగన్న నాయుడు ఆధ్వర్యంలో బుధవారం గ్రామస్తులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత తరుణంలో విద్యుత్ బిల్లులు సామాన్యులకు గుదిబండగా మారుతున్న సందర్భంలో ప్రతి ఒక్కరూ సోలార్ విద్యుత్ ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ఎస్సీ ఎస్టీల ఇళ్లపై ప్రభుత్వమే సోలార్ విద్యుత్ ఏర్పాటు చేస్తుందన్నారు. విద్యుత్ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

భూమి శిస్తు వేలం పాట ఖరారు


ప్రజాశక్తి-కశింకోట : కశింకోట శ్రీవేణుగోపాల్ స్వామి ఆలయం భూములు 2025-28 వరకు శిస్తుకు బుధవారం వేలం పాట ఖరారైంది. వెదురుపర్తిలో ఎడిది గౌరీ శంకర్ రూ.13,600, గార సూరిబాబు రూ.8,700, పప్పల విజయ్ రూ.63,600, మునగపాకలో పార్వతి రూ.10,800, అచ్యుతాపురం మండలం కాజీపాలెంలో అప్పకొండ అమాజీ రూ.79,500కు వేలం శిస్తు ఖరారు చేసుకున్నారు. ఈ కార్యక్రమం దేవాలయం కమిటీ ప్రతినిధులు పాల్గొన్నారు.

సిపిఐ రాష్ట్ర మహాసభ పోస్టర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అనకాపల్లి : సిపిఐ రాష్ట్ర 28వ మహాసభలను జయప్రదం చేయాలని కోరుతూ బుధవారం గోడపత్రికలను పార్టీ జిల్లా కార్యాలయంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మాకిరెడ్డి రామునాయుడు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజల అభివృద్ధిని పక్కనపెట్టి కార్పొరేట్ వ్యక్తుల చేతుల్లోకి దేశాన్ని దేశ సంపదనే దోచిపెడుతున్నాయని విమర్శించారు. ఇటువంటి పరిస్థితుల్లో సిపిఐ మహాసభలకు ఎంతో ప్రాముఖ్యత ఉందని తెలిపారు. సిపిఐ రాష్ట్ర మహాసభల అనంతరం పెద్ద ఎత్తున ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు రాజాన దొరబాబు, గురుబాబు, ఫణీంద్ర కుమార్ పాల్గొన్నారు.

ప్రజారోగ్యానికి పారిశుధ్యమే కీలకం

ప్రజాశక్తి-కోటవురట్ల : ప్రజారోగ్యానికి పారిశుధ్యమే కీలక భూమిక పోషిస్తుందని ఎంపిడీవో చంద్రశేఖర్ అన్నారు. మండలంలోని తంగేడు గ్రామంలో బుధవారం పారిశుధ్య పనులను ఆయన పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో చెత్తను ప్రతినిత్యం డంపింగ్ యార్డులకు తరలించాలని, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని సిబ్బందికి సూచించారు. కార్యక్రమంలో ఈఓపిఆర్డి కూర్మారావు, కార్యదర్శి రఘురాం, నరసింహారావు పాల్గొన్నారు.



పారిశుధ్య పనులను పర్యవేక్షిస్తున్న ఎంపిడిఒ చంద్రశేఖర్

మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దుదాం



విశాఖ కలెక్టరేట్‌లో ప్రతిజ్ఞ చేస్తున్న కలెక్టర్ హరేంధిర ప్రసాద్, అధికారులు

ప్రజాశక్తి-విశాఖ కలెక్టరేట్ : విశాఖపట్నాన్ని మాదక ద్రవ్య రహిత జిల్లాగా తీర్చుదిద్దుదామని, ఈ మహా యజ్ఞంలో అందరూ స్వచ్ఛందంగా భాగస్వామ్యం కావాలని జిల్లా కలెక్టర్ ఎంఎన్.హరేంధిర ప్రసాద్ పిలుపునిచ్చారు. కలెక్టరేట్‌లో బుధవారం ప్రత్యేక కార్యక్రమం నిర్వహించి జిల్లా అధికారులు, కలెక్టరేట్ సిబ్బంది చేత జిల్లా కలెక్టర్ నషా ముక్త్ భారత్ అభియాన్ ప్రతిజ్ఞ చేయించారు.

ఎంవిపి.కాలనీ : మాదకద్రవ్యాలకు వ్యతిరేకంగా విశాఖ పోర్టులో బుధవారం సమూహ ప్రతిజ్ఞ నిర్వహించారు. ఈ సందర్భంగా పోర్టు చైర్మన్ డాక్టర్ ఎం.అంగముత్తు మాట్లాడుతూ, ఆరోగ్యకరమైన, మాదకద్రవ్య వ్యసన రహిత భారత దేశ నిర్మాణానికి జాతీయ స్థాయి ప్రయత్నాలకు పోర్టు అంకితభావంతో సహకరిస్తుందని తెలిపారు.

గాజువాక : యువత మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, సౌత్ ఏసిపి బి శ్రీనివాసరావు సూచించారు. బుధవారం గాజువాక ఎంవిఆర్ డిగ్రీ కళాశాలలో డ్రగ్స్ నియంత్రణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. కళాశాల కరస్పాండెంట్ డాక్టర్ వి. రామారావు, సిఐ పార్థసారథి, కళాశాల ప్రిన్సిపల్ కృష్ణ, వైస్ ప్రిన్సిపల్ బాలకృష్ణ పాల్గొన్నారు..

గొలుగొండ : మండలంలోని కృష్ణదేవిపేట ఎస్ఐ వై.తారకేశ్వరరావు ఆధ్వర్యంలో బుధవారం ఏ.ఎల్.పురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్సై మాదక ద్రవ్య రహితంగా మార్చుకుందామంటూ ప్రతిజ్ఞ చేయించారు. విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండి విద్యపైనే దృష్టి సారించాలన్నారు. విద్యతోనే ఉన్నత శిఖరాలు అధిరోహించవచ్చునని చెప్పారు.

నర్సీపట్నం టౌన్ :మాదకద్రవ్యాల రహిత ఆంధ్రప్రదేశ్‌లో భాగంగా నర్సీపట్నం రూరల్ సిఐ రేవతమ్మ సూచనల మేరకు పోలీసులు, శక్తి టీమ్ మండలంలోని చెట్టుపల్లి జిల్లా పరిషత్ పాఠశాలలో బుధవారం అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. నషా ముక్త్ భారత్ అభియాన్ లో భాగంగా విద్యార్థులకు మాదకద్రవ్యాల దుష్ప్రభావాలను వివరించారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎస్సై రాజారావు పాల్గొన్నారు.

అనకాపల్లి : మాదక ద్రవ్యాలకు దూరంగ ఉంటూ వాటి నిర్మూలనలో విద్యార్థులు ముఖ్యపాత్ర పోషించాలని ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్ వైకుంఠరావు అన్నారు. స్థానిక డైట్ కళాశాలలో బుధవారం విద్యార్థిని విద్యార్థులతో మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ ఆర్. వైకుంఠరావు మాట్లాడుతూ "నాషా ముక్త భారత్ అభియాన్" ముఖ్య ఉద్దేశం మాదకద్రవ్యాలు పూర్తిస్థాయిలో నిర్మూలించడమే అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

బుచ్చయ్యపేట : విద్యార్థి దశ నుండి క్రమశిక్షణ అలవాటు చేసుకుని ప్రతి ఒక్కరూ ఉన్నత స్థానాలకు చేరుకోవాలని బుచ్చయ్యపేట ఎస్సై ఏ శ్రీనివాసరావు తెలిపారు. బుధవారం స్థానిక జాజిమొగ్గలా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్‌లో నాషా ముక్తా భారత్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా గంజాయి, డ్రగ్స్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ జాజిమొగ్గల శ్రీనివాసరావు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

పాయకరావుపేట : పట్టణంలోని శ్రీసమయమంతుల రెడ్డి ప్రభుత్వ జూనియర్ కళాశాలలో బుధవారం నాషా ముక్త భారత్ అభియాన్ సందర్భంగా విద్యార్థులకు అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. మాదకద్రవ్యాల వినియోగం వలన కలిగే అనర్ధాలను విద్యార్థులకు వివరించారు. మాదకద్రవ్యాలను వినియోగించబోమని విద్యార్థులతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో సూపరెంటెండెంట్ కె లలిత, ప్రిన్సిపల్ శైలజ, అంగన్వాడీ కార్యకర్తలు కె నూకరత్నం, ఎమ్.నూకరత్నం పాల్గొన్నారు.



బుచ్చయ్యపేటలో ప్రతిజ్ఞ చేస్తున్న విద్యార్థులు

ప్రైవేటు, అన్‌ఎయిడెడ్ పాఠశాలల్లో

మిగులు సీట్లకు దరఖాస్తు చేసుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

విద్యాహక్కు చట్టం ప్రకారం 202- 26 విద్యా సంవత్సరానికి ప్రైవేటు, అన్ ఎయిడెడ్ పాఠశాలల్లో మిగులు సీట్లు ఒకటవ తరగతిలో ప్రవేశానికి విద్యాశాఖ వెబ్సైట్లో నమోదు చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి గిడ్డి అప్పారావు నాయుడు, జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్టు కోఆర్డినేటర్ డాక్టర్ ఆర్. జయ ప్రకాష్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వారు, ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీలు, ఓసి గ్రామీణ ప్రాంతాలకు చెందిన ఏడాదికి రూ.1,20,000 పట్టణంలో రూ.1,44,000 ఆదాయం లోబడి ఉన్న కుటుంబాలకు చెందిన విద్యార్థులు ఈనెల 12 నుంచి 20వ తేదీ వరకు తమ వివరాలను విద్యాశాఖ వెబ్సైట్ https://cse.ap.gov.inలో నమోదు చేసుకోవాలని కోరారు. సీబీఎస్ఈ, ఐసిఎస్ఈ, ఐబి సిలబస్ ఉన్న పాఠశాలల్లో ప్రవేశానికి 2019 ఏప్రిల్ 2 నుంచి 2020 మార్చి 31 లోపు జన్మించి ఉండాలని, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశానికి 2019 జూన్ 2 నుండి 2020 మే 31 లోపు జన్మించి ఉండాలని పేర్కొన్నారు. అనాథ, హెచ్ఐవి ప్రతికూల పరిస్థితులు ఎదుర్కొంటున్న వారికి ఐదు శాతం, ఎస్సీలకు 10 శాతం, ఎస్టీలకు 4 శాతం, బీసీలకు, ఇతరులకు 6 శాతం మొత్తం 25 శాతం సీట్లు లభిస్తాయని తెలిపారు. ప్రస్తుత చిరునామా ధ్రువీకరణ కోసం తల్లిదండ్రుల రేషన్ కార్డు ఆధార్ కార్డు, ఓటర్ కార్డు, భూమి హక్కుపత్రం, ఉపాధి హామీ జాబ్ కార్డు, పాస్పోర్టు, విద్యుత్తు బిల్లు, రెంట్ అగ్రిమెంట్ కాపీ, డ్రైవింగ్ లైసెన్స్‌తో పాటు ధ్రువీకరణ పత్రాలను దరఖాస్తుకు జతపరచాలన్నారు. సచివాలయాల డేటా ఆధారంగా ఈనెల 12 నుంచి 20 వరకు ప్రవేశానికి అర్హతలు రాష్ట్ర పథక సంచాలకులు నిర్ణయిస్తారని పేర్కొన్నారు. లాటరీ ద్వారా మొదటి విడత ఫలితాలను ఈనెల 25న విడుదల చేస్తారని, సీట్లు పొందిన విద్యార్థుల నిర్ధారణ ఈనెల 31న ప్రకటించడం జరుగుతుందని తెలిపారు. పూర్తి సమాచారం కోసం 18004258599 టోల్ ఫ్రీ నెంబర్ కు సంప్రదించాలన్నారు.

గంజాయి అక్రమ రవాణా కేసులో పదేళ్ల జైలు

లక్ష రూపాయల జరిమానా

ప్రజాశక్తి-అనకాపల్లి, చోడవరం

గంజాయి అక్రమ రవాణా కేసులో నిందితుడు గొల్లవెల్లి శ్రీనివాసరావుకు 10 సంవత్సరాల కఠిన కారాగార శిక్షతో పాటు లక్ష రూపాయల జరిమానా విధిస్తూ, జరిమానా, చెల్లించని పక్షంలో 2 సంవత్సరాలు 6 నెలల అదనపు సాధారణ జైలు శిక్షను కూడా విధిస్తూ చోడవరం 9వ అదనపు జిల్లా జడ్జి హరి నారాయణ తీర్పు వెలువరించినట్లు ఎస్పీ తుహిన్ సిన్హా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2015 జూలై 9న చీడికాడ ఎస్ఐ కోటేశ్వరరావు చెట్టుపల్లి గ్రామం చెరుకు కాటా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తుండగా, అనకాపల్లి జిల్లా చీడికాడ మండలం బయలు పూడి గ్రామానికి చెందిన గొల్లవిల్లి శ్రీనివాసరావు ఏపీ 31 బిసి 1568 నంబర్ మోటార్ సైకిల్‌పై గంజాయి రవాణా చేస్తూ పట్టుబడ్డాడు. మోటార్ సైకిల్‌పై ఉన్న ప్లాస్టిక్ మూటలో 20 కిలోల గంజాయి పట్టుబడింది. నిందితుడు ఏజెన్సీ ప్రాంతాల్లో గంజాయిని తక్కువ ధరకు కొనుగోలు చేసి అనకాపల్లి తీసుకెళ్లి, గుర్తు తెలియని వ్యక్తులకు అధిక ధరకు అమ్మేందుకు ప్రయత్నిస్తున్నట్లు దర్యాప్తులో తేలింది. ఈ కేసులో ఎస్సై ఎ.కోటేశ్వరరావు దర్యాప్తు జరిపి, న్యాయస్థానంలో సరియైన ఆధారాలు చూపడంతో అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ యూ.వెంకటరావు న్యాయస్థానంలో సమర్థంగా వాదనలు వినిపించారు. దీంతో న్యాయమూర్తి శిక్ష విధిస్తూ తీర్పు వెల్లడించారు.

టిడిపి ఇంటింటి ప్రచారం

ప్రజాశక్తి-పరవాడ : మండలంలోని కన్నూరు పంచాయతీలో 'సుపరిపాలనలో తొలి అడుగు' కార్యక్రమం బుధవారం నిర్వహించారు. టిడిపి మండల అధ్యక్షులు వియ్యపు చిన్నా, నాయకులు ఇంటింటికీ తిరిగి సర్వే నిర్వహించారు. అభివృద్ధి పనులు, ప్రభుత్వ పథకాల అమలు, పరిపాలన తీరు గురించి ప్రజలతో నేరుగా మాట్లాడి సమస్యలు తెలుసుకున్నారు. కార్యక్రమంలో బొండా తాతారావు, గొల్లవెల్లి నూక రత్నం, గొల్లవెల్లి సంధ్యా, నేతల సోమేష్, సన్యాసిరావు పాల్గొన్నారు.

జిందాల్ పరిశ్రమకు చెత్త తరలింపు

ప్రజాశక్తి-మునగపాక : మండల కేంద్రం మునగపాక గ్రామం నుండి విశాఖ జిల్లా కాపులుప్పాడ జిందాల్ పరిశ్రమకు బుధవారం లారీల ద్వారా చెత్త తరలింపు కార్యక్రమం చేపట్టారు. చెత్త పేరుకుపోవడంతో అంటు వ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్తగా ఈ చెత్తను జిందాల్ పరిశ్రమకు తరలిస్తున్నట్లు సర్పంచ్ డి.అప్పారావు తెలిపారు.

మహిళలకు కుట్టు మిషన్లు పంపిణీ

ప్రజాశక్తి-వడ్డాది : సిఎల్సి చర్చి అధినేత సుధీర్ కే మహంతి ఆధ్వర్యాన బుచ్చయ్యపేట మండలం ఎల్బీపి అగ్రహారం, బంగారు మెట్ట గ్రామాల్లో మహిళలకు కుట్టు మిషన్లు బుధవారం ఎమ్మెల్యే కెఎస్ఎన్ఎస్.రాజు చేతుల మీదుగా అందజేశారు. అలాగే మండలంలోని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ విద్యార్థులకు కంచాలు, గ్లాసులు పంపిణీ చేశారు. తాగునీటి బోర్లను ప్రారంభించారు. అనంతరం మహంతిని ఎమ్మెల్యే రాజు, గ్రామ పెద్దలు సత్కరించి అభినందించారు. అమెరికా నుండి వచ్చిన ప్రతినిధులు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాలు, వంటకాలు తమను ఎంతగానో ఆకట్టుకున్నాయని చెప్పారు. కార్యక్రమంలో విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యనారాయణ, మాజీ సర్పంచ్ తమరాన దాసు, సర్పంచులు మొల్లి శ్రీను, బాబూరావు, పిఎసిఎస్ అధ్యక్షుడు దొండా శ్రీను, ఎంపీటీసీ యల్లపు జగ్గారావు, టిడిపి మండల ఉపాధ్యక్షుడు సాయం శేషు పాల్గొన్నారు.

కొత్తపెంటలో స్వచ్ఛ సర్వేక్షణ్

ప్రజాశక్తి-దేవరాపల్లి : మండలంలోని కొత్తపెంట గ్రామపంచాయతీలో బుధవారం గ్రామీణ స్వచ్ఛసర్వేక్షణ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ సర్వే జి.సుధీర్ ఆధ్వర్యంలో జరిగింది. గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, సంపద కేంద్రం, తాగునీటి సదుపాయాలు, పారిశుధ్య కార్యక్రమాల అమలుపై సమీక్ష జరిపారు. కార్యక్రమంలో సర్పంచ్ రొంగలి వెంకట్రావు, ఇన్‌చార్జి డిప్యూటీ ఎంపీడీవో అనంత ఉమాదేవి, పంచాయతీ కార్యదర్శి మంగపతి, స్వచ్ఛభారత్ మండల కోఆర్డినేటర్ విపివి త్రినాథ్, ఎంఆర్సీ డి. పైడిరాజు, వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ఇంటింటా జాతీయ జెండా ఎగురవేయాలి

పలు చోట్ల హర్ ఘర్ తిరంగా ర్యాలీలు

ప్రజాశక్తి-కె.కోటపాడు : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి ఇంటిపై జాతీయ జెండా ఎగరవేయాలని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి అన్నారు. బుధవారం మండల కేంద్రం కె.కోటపాడులో తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ స్వాతంత్ర్య సమరయోధులు కుటుంబ సభ్యులు ఎవరైనా ఉంటే వారిని సగౌరవంగా సన్మానించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాఠశాల విద్యార్థులు, మండల స్థాయి అధికారులు పాల్గొన్నారు.

పద్మనాభం : పద్మనాభం జిల్లా పరిషత్ హైస్కూల్, కస్తూర్బా విద్యాలయం, గోస్తనీ విద్యాపీఠ్ విద్యార్థులు హర్‌ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. రూపకుల విశాలాక్షి చారిటబుల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు రూపకుల రవికుమార్ ఆధ్వర్యంలో 100 అడుగుల జాతీయ జెండాతో పోలీస్ స్టేషన్ నుంచి పద్మనాభం గ్రామ సచివాలయం కుంతీమాత స్వామి ఆలయం వరకు ర్యాలీ చేశారు. తహశీల్దార కె. ఆనందరావు ర్యాలీ ప్రారంభించగా, హెచ్ఎం బాలామణి, పిఇటి నారాయణమ్మ, టి.నాగమణి గౌరీరెడ్డి ఆర్ శ్రీను. కృష్ణ పాల్గొన్నారు.

ఆనందపురం: మండలంలోని వేములవలస గ్రామంలో100 అడుగుల జాతీయ పతాకంతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. బిజెపి మండల ఉపాధ్యక్షులు అడ్డూరి సురేష్ ఆధ్వర్యంలో దానేష్, చక్రవర్తి, దక్షిణామూర్తి, ఉప్పాడ అప్పారావు, రామలక్ష్మి, తాట్రాజు అప్పారావు, కోరాడ నవీన్, ఎస్. నాయుడు, ప్రసాద్ రావు పట్నాయక్, మీసాల రామునాయుడు పాల్గొన్నారు. అనంతరం మహాత్మాగాంధీ, అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.



మాడుగులలో మానవహారం చేపడుతున్న విద్యార్థులు

తగరపువలస : తగరపువలస, భీమిలి ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో ఆజాదీ కా అమత్ మహోత్సవ్‌లో హర్ ఘర్ తిరంగ ర్యాలీలు నిర్వహించారు.ఆయా కళాశాలల ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి శ్రీవాణి, డాక్టర్ పి సురేఖ ఆధ్వర్యంలో అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

మాడుగుల:మాడుగుల మండల కేంద్రంలో హర్ ఘర్ తిరంగా జెండా ర్యాలీ బుధవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక బస్టాండ్ ఆవరణలో జాతీయ జెండాలతో మానవహారంగా నిలబడి పలు నినాదాలు చేశారు. అనంతరం బస్టాండ్ నుంచి మొదలుకొని పురవీధుల గుండా ఊరేగింపుగా నినాదాలు చేసుకుంటూ ర్యాలీ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా ఆర్యవైశ్య సంఘం ఉపాధ్యక్షులు శ్రీనాథ్ శ్రీనివాసరావు, జనసేన నాయకులు రొబ్బ మహేష్ జూనియర్ డిగ్రీ కళాశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

రోలుగుంట:స్వాతంత్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని రోలుగుంటలో బుధవారం హర్ ఘర్ తిరంగా ర్యాలీ నిర్వహించారు. ఈ ర్యాలీ ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి ప్రారంభమైన పోలీస్‌స్టేషన్ మీదుగా తహశీల్దార్ కార్యాలయం వరకు జరిగింది. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ నాగమ్మ, మండల బీజేపీ అధ్యక్షులు పచ్చిగోళ్ల ఈశ్వరరావు పాల్గొన్నారు.


అవగాహన కల్పిస్తున్న శ్రీదేవి

ప్రకృతి వ్యవసాయంపై అవగాహన

ప్రజాశక్తి-గొలుగొండ:ప్రకృతి వ్యవసాయం చేస్తే భూమి పాడవదని, ప్రజల ఆరోగ్యానికి చాలా మంచి జరుగుతుందని నర్సీపట్నం సహాయ వ్యవసాయ సంచాలకులు టీ.శ్రీదేవి అన్నారు. బుధశారం గొలుగొండ మండలం కసిమి గ్రామంలో వ్యవసాయ శాఖ, ఆత్మ సంయుక్తంగా ప్రకృతి వ్యవసాయంపై రైతులకు శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీదేవి మాట్లాడుతూ, భవిష్యత్తు తరాలను దృష్టిలో ఉంచుకొని నేల ఆరోగ్యాన్ని బాగు చేయాలని, అది ప్రకృతి వ్యవసాయం ద్వారా సాధ్యమవుతుందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి కే.సుధారాణి మాట్లాడుతూ, ప్రకృతి వ్యవసాయంతో పంటలకు ధర కూడా అధికంగా వస్తుందని, తద్వారా ఆర్థికంగా కూడా లాభం ఎక్కువగా లభిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నర్సీపట్నం ఆత్మ బీటీఎం లక్ష్మి కిషోర్, కొత్త ఎల్లవరం వ్యవసాయ సహాయకుడు నరేష్, ఏపీ సీఎన్ఎఫ్ సిబ్బంది రైతులు పాల్గొన్నారు.


అభినందిస్తున్న నేతలు

ఎంఇఒను కలిసిన పిఆర్‌టియు నేతలు

ప్రజాశక్తి-గొలుగొండ: గొలుగొండ నూతన ఎంఇఒ-2గా బాధ్యతలు స్వీకరించిన జీ.కృష్ణప్రసాద్‌ను పీఆర్‌టియు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జి.శ్రీరామ్మూర్తి, ఏవి.రమణమూర్తి, గొలుగొండ పాఠశాల ప్రధానోపాధ్యాయులు దాస్, రమేష్, శివకేశ్వరరావు, కనకరాజు, ఎంఆర్‌సి సిబ్బంది బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా ఎంఇఒకు పుష్పగుచ్ఛం ఇచ్చి శుభాకాంక్షలు తెలియజేశారు.

అనంతసాగరంలో వైద్య శిబిరం

ప్రజాశక్తి-గొలుగొండ:మండలంలోని చిన్నయ్య పాలెం పంచాయతీ అనంతసాగరం గ్రామంలో బుధవారం ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గొలుగొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి శ్యామ్ కుమార్ గ్రామస్థులకు వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి రక్త పరీక్షలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, వర్షాలు పడుతున్న నేపథ్యంలో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది, ఆశ వర్కర్లు,


పరీక్షలు చేస్తున్న వైద్య సిబ్బంది

పుస్తక పఠనంతో విజ్ఞానం

ప్రజాశక్తి-అరకులోయ:స్థానిక ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో గ్రంథాలయ దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ పట్టాసి చలపతిరావు ఆధ్వర్యంలో డిపార్ట్మెంట్ ఆఫ్ లైబ్రరీ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ, విద్యార్థులందరూ సెల్ఫోన్లకు దూరంగా ఉండి పుస్తకాలను చదువుతూ జ్ఞానాన్ని పెంచుకోవాలని ఆయన తెలిపారు. నిరంతరం పుస్తక పఠనంతోనే మంచి జ్ఞానం వస్తుందన్నారు. అవసరంలేని విషయాలు సెల్ఫోన్‌లో వీక్షించడంతో కంటి సమస్యలు అధికమవుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ ఇంచార్జ్ డాక్టర్ సుభాన్, బడ్నాయక్, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



చెత్త సేకరణను పరిశీలిస్తున్న అధికారులు

ఇంటింటా చెత్త సేకరణ చేపట్టాలి

ప్రజాశక్తి-నక్కపల్లి:మండలంలో దేవవరం పంచాయతీ ఒడ్డిమెట్ట గ్రామంలో ప్రతి ఇంటా తడి పొడి చెత్తను సేకరించి సంపద తయారీ కేంద్రానికి తరలించాలని ఎంపీడీవో డి.సీతారామరాజు, డిప్యూటీ ఎంపీడీవో చలపతిరావు సూచించారు. బుధవారం గ్రామంలో పర్యటించారు. ఇంటింటా చెత్తను సేకరించేందుకు గాను 2 కొత్త ట్రై సైకిల్, డస్ట్ బిన్లను గ్రీన్ అంబాసిడర్లకు అందజేశారు. పారిశుధ్య నిర్వహణపై ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. కుళాయి టాపులు సక్రమంగా లేక పోవడంతో, వాటిని మార్పు చేసి కొత్తవి వేయించారు. తాగునీటి సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో గొర్ల నరసింహమూర్తి, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఘనంగా ఆలయ ప్రారంభం

ప్రజాశక్తి -మాడుగుల:మండలకేంద్రంలోని గాంధీ పార్క్ వద్ద ఉన్న విజయాంజనేయ స్వామి ఆలయ ప్రారంభోత్సవం బుధవారం ఘనంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు అర్చనలు నిర్వహించారు. అనంతరం సీతారామ స్వామి కళ్యాణ మహోత్సవం, హోమం, ఆలయ గోపురంపై కలశ ప్రతిష్ఠ కార్యక్రమాలు చేశారు. మధ్యాహ్నం భారీ అన్న సమారాధన ఏర్పాటు చేశారు.


పూజలు చేస్తున్న భక్తులు

14న ఆలయ ప్రారంభం

నక్కపల్లి:మండలంలో ఎన్ నరసా పురంలో ఈనెల 14వ తేదీ గురువారం గోపాలకృష్ణ నూతన ఆలయ ప్రారంభం, విగ్రహ ప్రతిష్ట మహోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. ఈ సందర్భంగా బుధవారం గోపాలకృష్ణ విగ్రహాన్ని గ్రామంలో ఊరేగించారు. 15 న శుక్రవారం భారీ అన్న సమారాధన కార్యక్రమం నిర్వహించనున్నట్లు కమిటీ సభ్యులు వెల్లడించారు.

గృహాలు త్వరితగతిన పూర్తి చేయాలి


మాట్లాడుతున్న పిఎసిఎస్ అధ్యక్షులు బుజ్జి

ప్రజాశక్తి -నక్కపల్లి:గత వైసిపి ప్రభుత్వంలో లేఅవుట్ లలో మంజూరైన గృహాలకు సంబంధించి పునాది దశ, అసంపూర్తిగా నిలిచిన గృహాలను త్వరితగతిన పూర్తి చేయాలని నక్కపల్లి పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి అన్నారు. మండలంలో ఉపమాక సచివాలయంలో బుధవారం హౌసింగ్ ఏఈ జగన్ ఆధ్వర్యంలో గృహ నిర్మాణ పనులు అసంపూర్తిగా నిలిపివేసిన లబ్ధిదారులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కొప్పిశెట్టి బుజ్జి మాట్లాడుతూ, ఉపమాక లేఔట్‌లో 34 మంది లబ్ధిదారులు అసంపూర్తిగా గృహ నిర్మాణ పనులు నిలుపుదల చేసినట్లు గుర్తించడం జరిగిందన్నారు. వీరందరికీ కూటమి ప్రభుత్వం సహాయం అందిస్తుందని, ఈ ఏడాది డిసెంబర్ 31 నాటికి గృహ నిర్మాణాలు పూర్తి చేయాలని లబ్ధిదారులకు సూచించారు. బీసీ,ఎస్సీ, ఎస్టీలకు అదనంగా సహాయం అందిస్తుందని, ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హౌసింగ్ ఏఈ జగన్ మాట్లాడుతూ, నక్కపల్లి మండలంలో 661 మంది లబ్ధిదారులను గుర్తించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి సీహెచ్ జయప్రకాష్, వీఆర్వో కామరాజు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ కె.కరుణ్ కుమార్, నాయకులు కొప్పిశెట్టి జగదీశ్వరరావు, తోలేటి శ్రీను, యలమంచిలి రమణబాబు, యలమంచిలి వెంకటేష్, వెంకట అప్పారావు పాల్గొన్నారు.

గృహాలకు రుణాలు మంజూరు

నక్కపల్లి:నక్కపల్లి పిఎసిఎస్ ద్వారా నివాస గృహాల పై రుణాలు ఇవ్వనున్నట్లు పిఎసిఎస్ అధ్యక్షులు కొప్పిశెట్టి బుజ్జి తెలిపారు. నక్కపల్లి పిఎసిఎస్ కార్యాలయంలో బుధవారం ఆయన మాట్లాడుతూ, నివాస గృహాలపై తక్కువ వడ్డీకి సుమారుగా 5 లక్షల వరకు రుణం మంజూరు చేస్తామన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్లు కోసూరి శ్రీనివాసరావు, మనబాల కొండబాబు, సెక్రటరీ శ్రీనివాస్, సిబ్బంది ఖాన్ పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవాన్ని విజయవంతంగా నిర్వహించాలి

సమీక్షలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్



ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను విజయవంతంగా నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్ తెలిపారు. స్థానిక పోలీస్ పరేడ్ మైదానంలో శుక్రవారం జరగనున్న వేడుకల నేపథ్యంలో కలెక్టరేట్ మీటింగు హాలులో బుధవారం సాయంత్రం ఏర్పాట్లపై తుది విడత సమీక్ష చేశారు. ఇప్పటి వరకు జరిగిన ఏర్పాట్లపై ఆరా తీయటంతో పాటు త్వరితగతిన పనులు పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. శకటాలు, స్టాళ్లు, సీటింగ్ ఏర్పాట్లలో జాగ్రత్త వహించాలని, ప్రణాళికాయుతంగా వ్యవహరించాలని చెప్పారు. ఒక వేళ వర్షం వచ్చినా కార్యక్రమ నిర్వహణకు ఆటంకం కలగకుండా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేసుకోవాలని అధికారులకు చెప్పారు. వాటర్ ప్రూఫ్ టెంట్లు అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. పోలీస్ బ్యాండ్, గౌరవ వందనం సమర్పించే పరేడ్ బృందాలను సిద్ధంగా ఉంచాలని, ముందుగా శిక్షణ ఇవ్వాలని చెప్పారు. సాంస్కృతిక కార్యక్రమాల నిర్వహణకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని, పాటల నిడివి తగ్గించాలని సూచించారు. ప్రణాళికా విభాగం, జివిఎంసి, విఎంఆర్‌డిఎ, విద్య, వైద్యారోగ్య, గృహ నిర్మాణ, పర్యాటక, విద్యుత్ శాఖల ఆధ్వర్యాన శకటాలను ఏర్పాటు చేయాలన్నారు. నగదు పంపిణీ పథకాలకు సంబంధించి ఏర్పాట్లు చేసుకోవాలని, మత్స్యశాఖ, డిఆర్‌డిఎ, ప్రాథమిక రంగాలకు చెందిన శాఖలు, యుసిడి, సమాచార శాఖ ఆధ్వర్యంలో స్టాళ్లు ఏర్పాటు చేయాలని సూచించారు. సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి బిహెచ్ భవానీశంకర్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు పాల్గొన్నారు.

జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్న మంత్రి అనగాని సత్యప్రసాద్

ఈ నెల 15వ తేదీన పోలీసు పరేడ్ మైదానంలో జరిగే స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు, రిజిస్ట్రేషన్ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించనున్నారు. ఈ మేరకు రాష్ట్ర ప్రభుత్వం నుంచి కలెక్టర్‌కు ఉత్తర్వులు వచ్చాయి.



సర్వే చేపడుతున్న బృంద సభ్యులు

కేంద్ర సర్వే బృందం పర్యటన

ప్రజాశక్తి-గొలుగొండ: స్వచ్ఛ సర్వేక్షణ గ్రామీణ కార్యక్రమంలో భాగంగా కేంద్ర సర్వే బృందం సభ్యులు గొలుగొండ మండలం గుండుపాల, సీహెచ్.నాగాపురం గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో శానిటేషన్, మరుగుదొడ్లు, దేవాలయాలు, చర్చిలు, అంగన్వాడీలు, పాఠశాలలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో బృందం సభ్యులు ప్రవీణ్, ప్రశాంత్, ఎంపిడిఓ మేరీరోజ్, డిప్యూటీ ఎంపీడీఓ బాబురావు, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.



తనిఖీలు చేపడుతున్న అధికారులు

ఎరువుల షాపుల్లో తనిఖీలు

ప్రజాశక్తి-రావికమతం: మండల కేంద్రంలో ప్రైవేటు ఎరువుల దుకాణాలను బుధవారం మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు తనిఖీలు నిర్వహించారు. మండల కేంద్రంలో ఉన్న శ్రీనివాస ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ స్టోర్స్, ఈశ్వర ఫెర్టిలైజర్స్ అండ్ జనరల్ స్టోర్స్‌లో ఎరువులు, పురుగులు మందులను పరిశీలించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రమేష్ బాబు మాట్లాడుతూ, ప్రతి ఎరువుల షాపు వద్ద ధరల పట్టికల బోర్డును ప్రదర్శించాలని సూచించారు. లైసెన్సులు తప్పనిసరిగా ఉండాలన్నారు. జీఎస్టీ వివరాలను కూడా షాపు వద్ద రైతులకు అందుబాటులో ఉంచాలని తెలియజేశారు. ఎమ్మార్పీ రేటు కంటే రైతుల వద్ద ఒక్క రూపాయి తీసుకున్నా చర్యలు తప్పవని ఆయన హెచ్చరించారు. రైతుల నుంచి ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా వాటిపైన తప్పనిసరిగా విచారన చేస్తామన్నారు. రైతుల బ్యాంకు అకౌంట్, ఆధార్ కార్డుకు లింక్ చేసుకోకపోవడం, పాసుపుస్త కానికి ఆధార్ కార్డు లింక్ కాకపోవడంతో మండలంలో 120 మందికి అన్నదాత సుఖీభవ పథకానికి నోచుకోలేకపోయారన్నారు.



నినాదాలు చేస్తున్న దళిత రైతులు

క్వారీని రద్దు చేయాలి

-22వ రోజుకు దీక్ష

ప్రజాశక్తి -నర్సీపట్నం టౌన్: మాకవరపాలెం మండలం జి కోడూరు క్వారీని రద్దు చేయాలని 22 రోజులుగా దళిత రైతులు పోరాడుతూనే ఉన్నారు. ఇందులో భాగంగానే బుధవారం నిరసన కార్యక్రమాన్ని కొనసాగించారు. ఇన్ని రోజులుగా పోరాటం చేస్తున్నప్పటికీ పట్టించుకోని రెవెన్యూ అధికారులు, మైనింగ్ అధికారులుపై దళిత రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. స్థానిక ఎమ్మెల్యే, స్పీకరు అయ్యన్నపాత్రుడు కూడా తమను పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు.క్వారీని రద్దు చేయకుంటే ఈ ఉద్యమాన్ని అమరావతి వరకూ తీసుకెళ్తామని దళిత రైతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అప్పారావు, లావరాజు, నాగభూషణం, పెంటయ్య, మారేసు చిన్న దేముడు, మహిళలు పాల్గొన్నారు.



తహశీల్దార్‌కి వినతి పత్రం ఇస్తున్న కాంగ్రెస్ నేతలు

రాహుల్ గాంధీ అరెస్టుపై ఆందోళన

ప్రజాశక్తి -మాడుగుల: ప్రతిపక్ష నేతగా చేసిన తప్పులను ఎత్తిచూపి ప్రశ్నిస్తే కేసులు బనాయించి అరెస్టు చేస్తారా.. ప్రజాస్వామ్య దేశంలో ఇదెక్కడి న్యాయమని మాడుగుల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి పడాల కొండలరావు ప్రశ్నించారు. పార్లమెంటరీ ప్రతిపక్షనేత (ఎంపీ) రాహూల్ గాంధీ అరెస్టుకు నిరసనగా మాడుగుల కేంద్రంలో బుదవారం ర్యాలీ చేపట్టారు. మాడుగుల బస్టాండ్ ఆవరణం నుంచి తహసీల్దార్ కార్యాలయం వరకు ర్యాలీగా వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, పార్లమెంట్లో ప్రతిపక్షహొదాలో ఉన్న నేత రాహూల్ గాంధీ ఓటుచోరి కేసులు ప్రశ్నించినందుకు అన్యాయంగా అతనితో పాటు మరికొంతమంది ప్రతిపక్ష నేతలను ఆరెస్ట్ చెయడం చేతకాని తనమన్నారు. ఎన్నికల కమీషన్, బీజేపీ కుమ్మక్కై దొంగఓట్లకు పాల్పడ్డారని విమర్శించారు. తహసీల్దార్ రమాదేవికి వినతి పత్రాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు పి.రాంబాబు, లక్కుర్తి అప్పారావు, సల్మాన్ రాజు, గండి శంకర్రావు, యేసురాజు, పిల్లా అప్పారావు కార్యకర్తలు పాల్గోన్నారు.

చట్టాల అమలులో న్యాయవ్యవస్థ పాత్ర ముఖ్యం

ప్రజాశక్తి- విశాఖ కలెక్టరేట్ : ఎస్‌సి, ఎస్‌టి ప్రజలకు ఉన్న చట్టాలను సమర్ధవంతంగా అమలు చేయడంలో పోలీసులు, న్యాయవ్యవస్థ పాత్ర ఎంతో ముఖ్యమైనదని విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి, సీనియర్ సివిల్ జడ్జ్ ఆర్.సన్యాసినాయుడు పేర్కొన్నారు. విశాఖపట్నం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన సింహాచలం ఆర్‌టిసి కాంప్లెక్స్ ఎదురుగా ఉన్న ఆర్ఆర్ గ్రాండ్ ఫంక్షన్ హాల్‌లో బుధవారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యాన న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో ఆయన మాట్లాడుతూ, బాల్య వివాహాల వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన శిక్షలు, అకాల గర్భధారణ వల్ల ఎదురయ్యే ఆరోగ్య సమస్యలపై గిరిజనులకు అవగాహన కల్పించడం అవసరమన్నారు. ఎస్‌సి, ఎస్‌టి అత్యాచారాల నిరోధ చట్టం, నేరస్థులకు విధించే శిక్షలు, బాధితులకు లభించే న్యాయ సహాయం గురించి ఉన్న చట్టాలను తెలియజేయాలన్నారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100, ఉచిత న్యాయ సహాయం తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో 98వ వార్డు కార్పొరేటర్ పివి.నరసింహం, హ్యూమన్ రైట్స్ ప్రెసిడెంట్ ధనలక్ష్మి, ఎస్ఐ రాజారావు, రాజయ్య, సన్యాసిరావు, జానకిరామ్, మర్రి సత్యనారాయణ, కరుణాకర్ తదితరులు పాల్గొన్నారు.



మాట్లాడుతున్న సీనియర్ సివిల్ జడ్జి

వ్యవసాయ రంగంలోకి కార్పొరేట్ కంపెనీలను అనుమతించొద్దు

రైతు, కార్మిక సంఘాల ఆధ్వర్యాన నిరసన

ప్రజాశక్తి-అనకాపల్లి

కేంద్రంలోని మోడీ ప్రభుత్వం తీసుకువచ్చిన రైతు, కార్మిక వ్యతిరేక చట్టాలకు నిరసనగా, వ్యవసాయ రంగంలో కార్పొరేట్ కంపెనీలకు అనుమతులు ఇవ్వొద్దని కోరుతూ సంయుక్త కిసాన్ మోర్చ, కార్మిక సంఘాల పిలుపుమేరకు బుధవారం పట్టణంలో ర్యాలీ నిర్వహించి నాలుగు రోడ్ల జంక్షన్ వద్ద నిరసన తెలియజేశారు. ఈ సందర్భంగా సంయుక్త కిసాన్ మార్చ జిల్లా కన్వీనర్ కర్రి అప్పారావు, సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.శంకర్రావు, రైతు కూలి సంఘం కన్వీనర్ కోన మోహన్, జిల్లా వృత్తిదారుల కన్వీనర్ గంటా శ్రీరామ్ మాట్లాడారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం కార్పొరేట్ కంపెనీలకు అనుకూలంగా వ్యవసాయ చట్టాల్ని మారుస్తుందని మండిపడ్డారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ సుంకాలు విధించడం వలన దేశంలో పాడి, వ్యవసాయ ఆహార ఉత్పత్తులు, ఆక్వా ఎగుమతిదారులు తీవ్రంగా నష్టపోతారన్నారు. అమెరికా వేసే సుంకాలకు మోడీ ప్రభుత్వం అనుకూలంగా ఉందని, బ్రిటన్‌తో జరిగిన ఒప్పందంలో విదేశాల నుండి మన దేశానికి ఆహార ఉత్పత్తులు, పాల ఉత్పత్తులు వెల్లువ రాబోతున్నాయని తెలిపారు. దీనివల్ల దేశంలో రైతాంగం తీవ్రంగా నష్టపోతారన్నారు. దొడ్డిదారిన మార్కెట్‌ను కార్పొరేట్ కంపెనీలకు అప్పజెప్పుతుందని, రైతులకు నష్టం కలిగించే ఫ్రీ ట్రేడ్ అగ్రిమెంట్ రద్దు చేయాలని కోరారు. రైతులు పండించిన పంటలకు సోమనాథన్ కమిషన్ సిఫార్సుల మేరకు సి2 ప్లస్ 50 ప్రకారం మద్దతు ధర అమలు చేయాలని, కార్మికులకు నష్టం కలిగించే నాలుగు లేబర్ కోర్సు రద్దు చేయాలని, రైతులకు రుణాలు రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమం సిఐటియు జిల్లా కోశాధికారి వీవీ శ్రీనివాసరావు, రైతు సంఘం జిల్లా కోశాధికారి గండి నాయన బాబు, ఎస్‌వి నాయుడు, తేలయ్య బాబు, నాయుడు, నాగిరెడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



నిరసన తెలియజేస్తున్న రైతు, కార్మిక సంఘాల నేతలు

అల్లూరిలో మాడుగుల విలీనం అవాస్తవం

ప్రజాశక్తి-దేవరాపల్లి : మాడుగుల నియోజకవర్గాన్ని అల్లూరి సీతారామరాజు జిల్లాలో విలీనం చేస్తున్నట్లు సోషల్ మీడియా వేదికగా ప్రచారంలోకి వచ్చిన సమాచారం పూర్తిగా అసత్యమని, దానిని ప్రజలు నమ్మవద్దని మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణమూర్తి స్పష్టం చేశారు. జిల్లాల పునర్వ్యవస్థీకరణకు సంబంధించిన ఏ నిర్ణయమూ ఈ దిశగా తీసుకోలేదని, తప్పుడు సమాచారంతో ప్రజల్లో గందరగోళం సృష్టించే ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం స్థానిక రైవాడ జలాశయ అతిథి గృహంలో ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గం రాష్ట్రంలోనే అభివద్ధి పరంగా వెనకబడిన ప్రాంతాల్లో ఒకటని, రహదారులు, తాగునీరు, వైద్య సేవలు, విద్యా వసతులు వంటి మౌలిక సదుపాయాల అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని చెప్పారు. ఈ సమయంలో ప్రజల అభిప్రాయాలు, అవసరాలు పక్కనబెట్టి, నియోజకవర్గాన్ని మరో జిల్లాలో కలపడం వంటి నిర్ణయం తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశారు. జిల్లాల మార్పు అంశంపై సోషల్ మీడియాలో వచ్చిన వార్తల నేపథ్యంలో, సంబంధిత కమిటీకి, ముఖ్యమంత్రి చంద్రబాబుకు తాను లేఖ రాస్తానని ఎమ్మెల్యే వెల్లడించారు. ప్రజా ప్రతినిధిగా నియోజకవర్గ హక్కులు, గౌరవం కాపాడటమే తన ధ్యేయమని చెప్పారు.

ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవాలి

ప్రజాశక్తి-అనకాపల్లి

భారతదేశంలో అభివృద్ధి చెందుతున్న సైన్సు సాంకేతికతను నేటి యువత అందిపుచ్చుకొని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని జపాన్ దేశపు మాజీ ఎంబసీ డాక్టర్ చదరం శివాజీ అన్నారు. స్థానిక ఎఎంఎఎల్ కళాశాలలో బుధవారం భారతదేశంలో సైన్స్, సాంకేతికత అనే అంశంపై జరిగిన సదస్సులో డాక్టర్ చదరం శివాజీ ముఖ్య వక్తగా మాట్లాడారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ గల్లా జయ బాబు శివాజీని సభకు పరిచయం చేశారు. ఆయనను కళాశాల మేనేజ్మెంట్, అలుమ్ని అసోసియేషన్ సభ్యులు సత్కరించారు. కళాశాల గవర్నింగ్ బాడీ ప్రెసిడెంట్ శ్రీధరాల కృష్ణ పేర్రాజు, గవర్నింగ్ బాడీ కరస్పాండెంట్ పెంటకోట వెంకట రామారావు, కళాశాల వైస్ ప్రిన్సిపాల్ టి.నిరంజన్ కుమార్, సూపరింటెండెంట్ పి. అనురాధ, వివిధ శాఖాధిపతులు, కళాశాల ఆలుమ్ని అసోసియేషన్ ప్రెసిడెంట్ బొడ్డేడ అప్పారావు, సెక్రటరీ పెన్మెత్స కృష్ణంరాజు, విద్యార్థులు పాల్గొన్నారు.